ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

- ధరలు మోత మోగిస్తుంటే..వృద్ధి ఎలా సాధ్యం
- ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్1 భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తు తోందని ఎంపీ జైరాం రమేశ్

➢ మిగతా 2వ పేజిలో..

WEDNUSDAY 02ND SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 168 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 02 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :168 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# రాజీనామాకే మొగ్గు!

- అధిష్ఠానం పిలుపుతో ఢిల్లీకి కొండా సురేఖ
- సంప్రదింపులు ప్రారంభించిన కేసీ వేణుగోపాల్
- మొదట సీఎం రేవంత్‌తో గంటపాటు చర్చలు
- నేడు మీనాక్షి, మహేశ్‌లతో భేటీ
- డిప్యూటీ సీఎం భట్టి అభిప్రాయమూ తీసుకొనే చాన్స్
- పునర్వ్యవస్థీకరణపై అస్పష్టత



న్యూఢిల్లీ/హైదరాబాద్, సెప్టెంబరు 1 కొండా సురేఖతో మంత్రిపదవికి రాజీనామా చేయించడానికే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో ఆమె భవిష్యత్తుకు భరోసా ఇచ్చి రాజీనామా చేయించాలన్న ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు చెబుతున్నారు. అయితే అధిష్ఠానం రాజీనామాను ప్రతిపాదిస్తే దానికి కొండా సురేఖ అంగీకరిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. అంగీకరించని పక్షంలో ఆమెను మంత్రి వర్గం నుంచి తప్పించడమే పార్టీకి, ప్రభుత్వానికి ఉన్న ఏకైక మార్గమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ చర్యలతో పాటుగా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపైనా ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చేపట్టిన సంప్రదింపుల ప్రక్రియ పూర్తయితే గానీ దీనిపై స్పష్టత రాదని చెబుతున్నారు. అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన కేసీ వేణుగోపాల్ పార్టీ తెలంగాణ వ్యవహారాలపై దృష్టి పెట్టారు. సంప్రదింపుల ప్రక్రియను ముఖ్యమంత్రితోనే మొదలుపెట్టారు. మంగళవారం ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డితో ఆయన గంటకు పైగా చర్చలు జరిపారు. ఈ భేటీలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ చర్యలు, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు తదితరాలపై సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయాలను ఆయన

➢ మిగతా 2వ పేజిలో..



## 152 మీటర్లకు సమ్మతి తెలపండి

- 'తుమ్మిడిహెట్టి' నిర్మాణానికి అనుమతి ఇప్పించండి
- 148 మీటర్లకు 152కు
- ముంపులో పెద్దగా తేడా ఉండదు
- మహారాష్ట్ర ప్రాజెక్టులపై ఎటువంటి ప్రభావం ఉండబోదు
- కేంద్ర జలవనరుల సంఘం సమావేశంలో తెలంగాణ వాదన
- ముంపుపై సంయుక్త సర్వే చేద్దామని మహారాష్ట్రకు సూచన
- మరోసారి భేటీకి సీడబ్ల్యూసీ నిర్ణయం
- స్వల్ప తేడాను సాంకేతిక చర్యల ద్వారా పరిష్కరించవచ్చు
- సీడబ్ల్యూసీ భేటీలో తెలంగాణ వాదన

➢ మిగతా 2వ పేజిలో..

## నేపాల్ వరదల్లో కొట్టుకు పోయిన బ్యాంక్ లాకర్లు

### వాటిని కాపలా కాస్తూ.. పోయిన వాటి కోసం వెదుకులాట

ఖాట్మండ్,సెప్టెంబర్1 నేపాల్ వరదలు సృష్టించిన బీభత్సం పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించింది. అకస్మాత్తుగా వచ్చిన వరదలను ఎదుర్కొనడానికి నేపాల్ ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోంది. అయితే ప్రస్తుతం ఓ సమస్య నేపాల్ ప్రభుత్వానికి, పోలీసులకు కంటి మీద కునుకు రాకుండా చేస్తోంది. భారీస్థాయిలో వచ్చిన వరదల వల్ల సుమారు 20 బ్యాంకులకు చెందిన లాకర్లు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఆ లాకర్లు దుండగుల చేతుల్లోకి

➢ మిగతా 2వ పేజిలో..

## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

- 7న కేంద్ర సాంకేతిక బృందం పర్యటన
- నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన
- సాంకేతిక నివేదిక అనంతరం తదుపరి చర్యలు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రామ్మోహన్ నాయుడి హామీ





న్యూఢిల్లీ,సెప్టెంబర్1భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు

➢ మిగతా 2వ పేజిలో..

## 22ఏపై వాస్తవాలు అసెంబ్లీలో చెబుతాం: పొంగులేటి



హైదరాబాద్, సెప్టెంబరు1 22ఏ వివాదంపై అసెంబ్లీ వేదికగానే వాస్తవాలను ప్రజల ముందు పెడతామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్ని ఎకరాలు నిషేధిత జాబితాలో ఉండేవి.. తమ ప్రభుత్వం వచ్చాక ఎంత విస్తీర్ణం ఉందనే వివరాలను సభ ముందు ఉంచుతామని అన్నారు. మంగళవారం, సచివాలయంలో ఆయన విలేకరుల మాట్లాడుతూ.. నిషేధిత జాబితా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోర్టు ఆదేశించడంతోనే కొత్త జాబితాలను సిద్ధం చేశామని వివరించారు. రాష్ట్రంలో 1.24 కోట్ల ఎకరాలు ఈ జాబితాలో ఉన్నాయంటూ ప్రతిపక్షాలు కావాలనే బురద జల్లుతున్నాయని..

➢ మిగతా 2వ పేజిలో..



## 1000 రోజుల దగాపై నేడు చార్జ్‌షీట్

- నేడు తెలంగాణ భవన్‌లో విడుదల చేయనున్న కేటీఆర్
- కాంగ్రెస్ 420 హామీల ఎగవేతలే ఎజెండాగా
- నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు
- రోజుకో అంశంపై సర్కార్‌ను నిలదీసేలా కార్యాచరణ
- కాంగ్రెస్ బాకీ కార్డుపై ప్రజాక్షేత్రంలో ప్రచారం
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యక్రమాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 1 రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ పోరుబాట పట్టనున్నది. అలవికాని హామీలు ఇచ్చి వెయ్యి రోజులు గడిచినా అమలు చేయకుం డా ప్రజలను మోసం చేసిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై చార్జ్‌షీట్ వేయనున్నది. బుధవారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు చార్జ్‌షీట్‌ను విడుదల చేయనున్నారు. చార్జ్‌షీట్‌తోపాటు 420 హామీలు, ఆరు గ్యారెంటీల అమలును ప్రశ్నిస్తూ ఈ నెల 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వరుస నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు బీఆర్ఎస్ సేన సిద్ధమైంది. చార్జ్‌షీట్‌తో

➢ మిగతా 2వ పేజిలో..

## రైల్వే వంతెనల మంజూరు కోసం కృషి..

- ప్రజా భద్రత, రవాణా సౌకర్యాలే లక్ష్యంగా ప్రణాళికలు.
- రైల్వే శాఖ అనుమతులతో త్వరలోనే పనులు.
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

➢ 2వ పేజిలో..

# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్1 భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న

➢ మిగతా 2వ పేజిలో..

## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

## 22పైప వాస్తవాలు అసెంబ్లీలో చెబుతాం: పొంగులేటి

అందులో సగం అటవీ, దేవాదాయ, ప్రభుత్వ భూములే ఉన్నాయని మండిపడ్డారు. 'అర్బన్ ల్యాండ్ సీలింగ్, ప్రభుత్వ భూముల్లో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారిని ప్రభుత్వం ఏమీ అనడం లేదు కదా..' అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకున్నామన్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో రెవెన్యూ సమీక్షలు పూర్తి చేశామని.. 22వతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నామని తెలిపారు. రీ సర్వే కోసం నియమించిన లైసెన్స్ సర్వేయర్లు, ప్రతిపక్షాల మాటలు విని పూర్తి స్థాయి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు చూస్తాము.. మాట వినకపోతే ఇచ్చిన లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు డిమాండ్ పెరిగిందని, ఈ విషయంలో ప్రజా ప్రతినిధుల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తోందని మంత్రి తెలిపారు. అడిగినన్ని ఇళ్లు ఇవ్వడం లేదని కొందరు తనపై కోపంతో ఉన్నారని పేర్కొన్నారు. అయితే, ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ.. నిజమైన అర్హులకే ఇళ్లను కేటాయిస్తామని తేల్చి చెప్పారు.

### కొత్తగూడెం విమానాశ్రయ

## ప్రతిపాదనపై సానుకూలత

సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు. కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

ఆరోపించారు. దేశంలో పెట్టుబడులు, వినియోగం మందగించాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'హై వోల్టేజ్' ధరల భారాన్ని సామాన్యులపై మోపుతోందని ఆరోపించారు. ముడిసరుకుల ధరలు పెరగడంతో సామాన్యుల సొంతింటి కలలు కల్లలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరాభారం కేవలం వంటింటికే పరిమితం కాలేదని అన్నారు. రాగి వైర్ ధర రూ. 850 నుంచి రూ. 1,700 కి, అల్యూమినియం ధర రూ. 350 నుంచి రూ. 650 కి చేరిందని వెల్లడించారు. 1,000 చదరపు అడుగుల ఇంటికి వైరింగ్ ఖర్చు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయిలకు పెరిగిందని చెప్పారు. హోమ్ అప్లయన్సెస్, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు, సోలార్ ప్యానెళ్ల ధరలు 10 నుంచి 20 శాతం వరకు పెరిగాయని అన్నారు. స్విచ్ సాకెట్లు, మెయిన్ లైన్ కేబుల్స్, టైల్స్, కార్మికుల ఖర్చు ఇలా అన్నీ పెరిగాయని అన్నారు. ధరాభారం అన్ని వైపుల నుంచి ప్రజలకు షాకులిస్తోందని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కూడా మోదీ ప్రభుత్వం మాత్రం వాస్తవాలను మరుగున పరిచి, గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఉందని మండిపడ్డారు. త్రైమాసిక జీడీపీ గణాంకాలు దేశంలోని పరిస్థితుల్ని తప్పుగా చూపిస్తున్నాయని అన్నారు. వీక్ సెంటిమెంట్‌ను ప్రతిఫలించట్లేదని చెప్పారు. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధి సాధించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. భారత్ ప్రగతిబాటలో దూసుకుపోతుంటే నిరాశావాదులు మాత్రం అసత్యాలను ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు. ఈ వృద్ధి రేటు భారతీయుల సమష్టి శక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ వృద్ధి రేటుకు కొనసాగించేందుకు భారతీయులు దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

## రాజీనామాకే మొగ్గు!

నమోదు చేసుకున్నట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ లైన్ దాటి వ్యవహరిస్తున్న నేతలపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి, పార్టీకి నష్టం జరుగుతుందని ముఖ్యమంత్రి నివేదించినట్లు సమాచారం. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కొండా సురేఖతోపాటు మరికొందరి వ్యవహార శైలికి సంబంధించిన నివేదికలు, మంత్రుల శాఖల వారీ పనితీరు రిపోర్టును ముఖ్యమంత్రి అధిష్ఠానానికి అందజేసినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా, సురేఖ అంశంలో అధిష్ఠానం తీసుకోబోయే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ రెడ్డి తెలిపినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం ఆయన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌లతో భేటీ కానున్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ చర్యలతో పాటుగా ఇతర అంశాలపైనా వారి అభిప్రాయాలను కేసీ వేణుగోపాల్ తీసుకోనున్నారు. అలాగే ఢిల్లీలో వైఎస్ఆర్ అవార్డు ప్రదానం కార్యక్రమంలో పాల్గొనేందుకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులు బుధవారం ఉదయం ఢిల్లీకి వస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోనూ కేసీ వేణుగోపాల్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేసీ వేణుగోపాల్ సంప్రదింపుల ప్రక్రియ పూర్తయితే గానీ కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై అధిష్ఠానం ఏం నిర్ణయం తీసుకుంటుందన్నది స్పష్టతవస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### కొండా సురేఖకు పిలుపు!

అధిష్ఠానం పిలుపు మేరకు మంత్రి కొండా సురేఖా మంగళవారం ఢిల్లీకి వచ్చారు. ఢిల్లీలో ఆమె కేసీ వేణుగోపాల్‌తో పాటుగా అధిష్ఠానం పెద్దలనూ కలవనున్నట్లు చెబుతున్నారు. కేసీ వేణుగోపాల్ సంప్రదింపుల అనంతరం రాజీనామా చేయించాలన్న నిర్ణయానికి వస్తే భవిష్యత్తు గురించి పార్టీ పెద్దలతో భరోసా ఇప్పించేందుకే ఢిల్లీకి పిలిపించినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ ప్రక్రియను ముగించేందుకే అధిష్ఠానం సంప్రదింపులను చేపట్టిందని చెబుతున్నారు.

### పునర్ వ్యవస్థీకరణపై అస్పష్టత!

సీఎం రేవంత్‌రెడ్డి సహా పార్టీ ముఖ్య నాయకులంతా ఢిల్లీకి చేరుకోవడంతో కొండా సురేఖపై చర్యలు తీసుకోవడంలో భాగంగా మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణనూ చేపట్టవచ్చునన్న ప్రచారం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో నడుస్తోంది. దీంతో ఆశావహులు ఢిల్లీకి పెద్ద ఎత్తున క్యూ కట్టారు. అధిష్ఠానం పెద్దల వద్ద తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే కొండా సురేఖ అంశాన్ని, పునర్ వ్యవస్థీకరణను అధిష్ఠానం వేర్వేరుగా చూస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో పునర్ వ్యవస్థీకరణను ఇప్పుడే చేపడుతుందా? లేదా అన్నది స్పష్టత లేదు. సంప్రదింపుల ప్రక్రియ ముగిస్తేనే గానీ దీనిపైన స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ఖర్గేతో స్పీకర్ భేటీ

కాగా, పార్లమెంట్ కమిటీ సమావేశం నిమిత్తం ఢిల్లీ వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గేతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని స్పీకర్ ఈ సందర్భంగా కోరినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి మంగళవారం ఢిల్లీ వచ్చారు. బుధవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో స్వామినాథన్ ఫౌండేషన్ నిర్వహించే వైఎస్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొనేందుకే పలువురు మంత్రులు వస్తున్నారు.

## రైల్వే వంతెనల మంజూరు కోసం కృషి..

- ప్రజా భద్రత, రవాణా సౌకర్యాలే లక్ష్యంగా ప్రణాళికలు.
- రైల్వే శాఖ అనుమతులతో త్వరలోనే పనులు.
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.





భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / సెప్టెంబర్ 01 / అక్షరం న్యూస్ –: : ప్రజల భద్రత, సాఫీగా రాకపోకలు సాగించేందుకు నియోజకవర్గ పరిధిలో రైల్వే వంతెనలు, గేట్ల నిర్మాణం అత్యంత ఆవశ్యకమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లోని పలు ప్రధాన ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, లెవల్ క్రాసింగ్‌లు, ఆర్వోబీ, ఆర్‌యూబీల మంజూరు కొరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌తో పాటు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించి నిరంతరం కృషి చేస్తున్నామని మంగళవారం ఆయన తెలిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగా మంగళవారం రైల్వే ఏడీఈఎ రవి, జేఈ జావిద్, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరావు సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారని పేర్కొన్నారు. బూడిదగడ్డ వద్ద వర్షాల సమయంలో ఎదురయ్యే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త ఆర్‌యూబీ లేదా గేటు ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులను కోరినట్లు వెల్లడించారు. హేమచంద్రాపురం బైపాస్ రోడ్డుపై ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఆర్వోబీ, రైటర్ బస్తీ-గొల్లగూడెం మధ్య రవాణా సౌలభ్యం కోసం ఆర్‌యూబీ నిర్మాణాలను ప్రతిపాదించినట్లు వివరించారు. రామవరం-గరిమెళ్లపాడు మధ్య సురక్షిత ప్రయాణానికి రైల్వే గేటు లేదా ఆర్‌యూబీ, అలాగే సింగరేణి మెయిన్ హాస్పిటల్ వద్ద రద్దీకి అనుగుణంగా ప్రస్తుత ఆర్వోబీ విస్తరణ పనులు త్వరలోనే పట్టాలెక్కేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ నాలుగు ప్రతిపాదనలకు త్వరలోనే మంజూరి లభించి నిధులు విడుదలవుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# 152 మీటర్లకు సమ్మతి తెలపండి

హైదరాబాద్, సెప్టెంబర్ 1 తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించడానికి అనుమతించాలని కేంద్ర జలవనరుల సంఘాన్ని (సీడబ్ల్యూసీని) తెలంగాణ కోరింది. 148 మీటర్ల నుంచి 152 మీటర్లకు పెంచడం వల్ల అదనంగా ఏర్పడే ముంపు చాలా స్వల్పంగానే ఉంటుందని పేర్కొంది. దీనిని తగినసాంకేతిక చర్యలు, రక్షణ చర్యల ద్వారా పరిష్కరించవచ్చని తెలిపింది. మంగళవారం న్యూఢిల్లీలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై సీడబ్ల్యూసీ చైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనికి తెలంగాణ తరఫున నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ.శ్రీధర్, ఇంజినీర్ ఇన్ చీఫ్ (జనరల్) ఓ.వి.రమేశ్‌బాబుతోపాటు మహారాష్ట్ర నుంచి ప్రాజెక్టుతో సంబంధం ఉన్న ఇద్దరు కీలక అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అధికారులు తమ వాదన వినిపిస్తూ.. "తుమ్మిడిహెట్టి బ్యారేజీని 148 మీటర్ల ఎత్తుతో కడితే 3,715 ఎకరాలు ముంపు ఉంటుంది. అందులో నదీగర్భం 2,772 ఎకరాలు, చాప్రాల ఎకో సెన్సిటివ్ జోన్‌లో 728 ఎకరాల ముంపు ఉండనుండగా.. 215 ఎకరాల ప్రైవేటు భూములను సేకరించాల్సి ఉంటుం ది. మొత్తం 3,715 ఎకరాల్లో సేకరించాల్సిన భూమి 215 ఎకరాలు మాత్రమే. అదే 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కడితే 5,325 ఎకరాల నదీ గర్భం, 1,345 ఎకరాల ఎకో సెన్సిటివ్ జోన్ ముంపునకు గురికానుండగా.. 2,898 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది" అని గుర్తు చేశారు. బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో కట్టుకోవడానికి అనుమతి ఇప్పించాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి గత జూన్ 11న సీఎం రేవంత్‌రెడ్డి రాసిన లేఖ నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజ్ కడితే.. మహారాష్ట్రలో ముంపు తీవ్రంగా ఉంటుందనే వాదనలను ఆ రాష్ట్ర అధికారులు వినిపించగా.. తెలంగాణ అధికారులు పైవిధంగా వివరణ ఇచ్చారు.

### వారంలోపు నివేదికలు అందజేస్తాం..

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంతో ఏర్పడే ముంపుపై కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రం(సీడబ్ల్యూపీఆర్-పుణె), ఆర్వీ అసోసియేట్స్ సర్వే చేశాయని తెలంగాణ గుర్తు చేయగా.. ఆ నివేదికలు అందించాలని మహారాష్ట్ర కోరింది. దాంతో వారం రోజుల్లోపు నివేదికలు అందిస్తామని తెలంగాణ తెలిపింది. బ్యారేజీ నిర్మాణంతో తమ రాష్ట్రంలో ఎగువన, దిగువన ప్రాజెక్టుల నీటి లభ్యతపై ప్రభావం ఉంటుందా? అని మహారాష్ట్ర అధికారులు ప్రస్తావించగా.. ఇప్పటికే మహారాష్ట్ర-తెలంగాణ మధ్య సంయుక్త ప్రాజెక్టులు ఉన్నాయని, చనాకా కొరాటా, లెండి ప్రాజెక్టులే ఇందుకు ఉదాహరణ అని తెలంగాణ పేర్కొంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీ వల్ల మహారాష్ట్రలోని ప్రాజెక్టులపై ఎటువంటి ప్రభావం పడదని స్పష్టం చేసింది. అలాగే ఎగువ, దిగువ ప్రాంతాల ప్రయోజనాలకు ఎలాంటి నష్టం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చింది. ఇందుకోసం అవసరమైన సాంకేతిక, నిర్వహణపరమైన రక్షణ చర్యలను రూపొందించి సంబంధిత అధికారుల ముందు ఉంచుతామని చెప్పింది. ముంపుపై సంయుక్త సర్వే చేద్దామని తెలంగాణ అధికారులు ప్రతిపాదించారు.

### 205 టీఎంసీల నీటి లభ్యత

తుమ్మిడిహెట్టి వద్ద 205 టీఎంసీల నీటి లభ్యత ఉందని తెలంగాణ అధికారులు గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి బచావత్ ట్రిబ్యునల్‌తోపాటు పలు అధ్యయనాలు ఉన్నాయని తెలిపారు. సీడబ్ల్యూసీ గతంలో చేసిన అధ్యయనాల ప్రకారం 75% డిపెండబిలిటీ ఆధారంగా తుమ్మిడిహెట్టి వద్ద 205.8 టీఎంసీల నీటి లభ్యత ఉందని పేర్కొన్నారు. అయితే బ్యారేజీల నిర్మాణ ప్రదేశంలో 165.38 టీఎంసీల నీటిలభ్యత ఉందని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి పథకాన్ని 165 టీఎంసీలతో చేపట్టగా.. 2015 ఫిబ్రవరి 13న హైడ్రాలజీ అనుమతి లభించిందన్నారు. ఇరిగేషన్ ప్లానింగ్, అంతర్రాష్ట్ర క్లియరెన్స్, సెంట్రల్ సాయిల్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు, కన్‌స్ట్రక్షన్ మిషనరీ కన్సల్టెన్సీ, వ్యవసాయ మంత్రిత్వ శాఖ అనుమతులు వచ్చాయని వివరించారు. పర్యావరణ అనుమతి కోసం తెలంగాణలో 2011 ఏప్రిల్‌లో బహిరంగ విచారణ నిర్వహించగా.. మహారాష్ట్రలో నిర్వహించలేదని గుర్తుచేశారు. దీంతో మహారాష్ట్రకు సీడబ్ల్యూసీ ఆర్‌ఎన్, సీడబ్ల్యూసీ, ఆర్వీ అసోసియేట్స్ నివేదికలు వారం రోజుల్లోగా అందించిన తర్వాత.. దీనిపై సమగ్ర అధ్యయనం అనంతరం ఈ నెల మూడో వారంలో తదుపరి సమావేశం నిర్వహించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. ఈ అంశాలన్నింటినీ ఉన్నతస్థాయిలో నివేదించి, సమ్మతితెలపాలని మహారాష్ట్ర అధికారులకు సీడబ్ల్యూసీ సూచించింది.

## నేపాల్ వరదల్లో కొట్టుకు పోయిన బ్యాంక్ లాకర్లు

చిక్కకుండా వాటిని సురక్షితంగా స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు తీవ్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ లాకర్లలో భారీ మొత్తంలో నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. డీఐజీ అబి నారాయణ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆకస్మిక వరదల నేపథ్యంలో గల్లంతైన వ్యక్తుల కోసం గాలించడం, వారిని రక్షించి సురక్షిత ప్రాంతాల్లోకి తరలించడానికే పోలీసులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా వరద ప్రభావిత ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత కూడా తమపైనే ఉందని డీఐజీ పేర్కొన్నారు. రసువా, ధాడింగ్, చిత్వన్ తదితర ప్రాంతాల్లోని పలు బ్యాంకులు వరదల ధాటికి తీవ్రంగా దెబ్బతిన్నాయని నారాయణ్ తెలిపారు. వరదల్లో కొట్టుకుపోయిన లాకర్లలో బంగారం, విలువైన వస్తువుల గల లాకర్లే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. మరికొన్ని లాకర్లు బురద కింద కూరుకుపోయాయని, పోలీసులు వాటిని వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. కొట్టుకుపోయిన లాకర్లలో కొన్నిటిని దుండగులు పగులకొట్టి నగదు, బంగారాన్ని దోచుకున్నట్లు గుర్తించామని డీఐజీ నారాయణ్ పేర్కొన్నారు. ఎగువ రసువా ప్రాంతంలో వరదల్లో కొట్టుకుపోయిన ఓ లాకర్‌ను చేజిక్కించుకున్న దుండగులు 92 లక్షల నేపాలీ రూపాయలను దొంగిలించినట్లు గుర్తించామని ఆయన తెలిపారు. కానీ, ఆ లాకర్‌లో 1.5 కోట్ల నగదుతో పాటు 50 కోట్ల విలువైన బంగారం ఉందాలని బ్యాంక్ అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగిలిన నగదు, బంగారం ఎలా మాయమయ్యిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 1000 రోజుల దగాపై నేడు చార్జ్‌షీట్

మొదలయ్యే ఈ పోరాటాన్ని ప్రజాఉద్యమంగా మార్చాలని బీఆర్‌ఎస్ వ్యూహం రచించింది. బుధవారం నుంచి ధర్నాలు, రైతు సదస్సులు, వంటావార్పులు, యువజన ర్యాలీలు, ఆటో ర్యాలీలు, ప్ర జావాణి వినతిపత్రాలు.. ఇలా ప్రతిరోజూ ఒకో అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మట్టుముట్టేలా బీఆర్‌ఎస్ కార్యాచరణను సిద్ధం చే సింది. ఈ మేరకు మాజీ మంత్రులు, రాష్ట్ర నేతలు ఎక్కడికక్కడ పార్టీ సన్నాహక సమావేశాల ద్వారా శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.దేవుళ్ల సాక్షిగా ఒట్టు వేసి గ్యారెంటీ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు.. వాటి అమల్లో ఘోరంగా విఫలమయ్యారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. వం ద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని చెప్పారని, కానీ వెయ్యి రోజులవుతున్నా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. 'వెయ్యి రోజులు.. వెయ్యి అబద్ధా లు' కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి గుట్టపై కాంగ్రెస్ బాకీ కార్డులకు మంగళవారం వేముల పూజలు చేసి విడుదల చేశారు. రైతులు, మహిళలు, విద్యార్థుల సమస్యలపై బీఆర్‌ఎస్ పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో నిరసనలు ఉధృతం చేస్తామని తెలిపారు.బీఆర్‌ఎస్ పోరుబాటలో భాగంగా కాంగ్రె స్ 1000 రోజుల పాలనా వైఫల్యాలను వి వరిస్తూ గ్రామాల్లో ఫ్లెక్సీలు వెలుస్తున్నా యి. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మం డలం ఉప్లూర్‌లో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో సంక్షేమం మాయమై.. విధ్వంస పాలన సాగుతున్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దుయ్యబట్టారు. మంగళవారం వనపర్తి బీఆర్‌ఎస్ భవనంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి మోగించనున్నట్లు తెలిపారు. 6 గ్యారంటీలు, 420 హామీ లు, 11 డిక్లరేషన్లు అమలు చేసే దాకా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. .

రేవంత్ సర్కార్ ఒక్క హామీ కూడా అమ లు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు.

## కుటుంబ కలహాలతో బామ్మర్దిపై కత్తితో దాడి చేసిన బావ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 01: కుటుంబ కలహాల వల్ల బావ-బామ్మర్దుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో ఆవేశంలో బామ్మర్దిపై బావ కత్తితో దాడి చేసిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరి దర్గా సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. వరంగల్ కు చెందిన సిరిగిరి రాజ్ కు మార్, రఘునాథపల్లికి చెందిన పర్వతగిరి అర్జున్ ఇద్దరు బావ-బామ్మర్దులు. కుటుంబంలో తలెత్తిన వివాదం విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఆవేశానికి గురైన సిరిగిరి రాజ్ కు మార్, రఘునాథపల్లికి చెందిన బామ్మర్ది అర్జున్ ను కత్తితో కడుపులో పొడిచాడు. దీంతో అర్జున్కు తీవ్ర రక్తస్రావం కావడంతో 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లండన్‌లో కుమారుడి జన్మదినం.. స్వస్థలంలో తల్లిదండ్రుల సేవా సందడి

- **150 మంది పేద పిల్లలకు అన్నప్రసాద వితరణ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : కుమారుడు లండన్‌లో జన్మదిన వేడుకలు జరుపుకుంటుండగా.. స్వస్థలంలో తల్లిదండ్రులు పేద పిల్లలతో ఆనందాన్ని పంచుకున్నారు. రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ ఎన్టిపిసి శాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రంగు దుర్గాప్రసాద్ గౌడ్ తన కుమారుడు రంగు గణేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలిచారు.మంగళవారం ఎన్టీపీసీ మేడిపల్లి కేంద్రంలోని సాయి సేవా సమితి ఆలయంలో దుర్గాప్రసాద్ గౌడ్, శ్యామల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా ఆశీస్సులు తమ కుటుంబంపై, కుమారుడు గణేష్‌పై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారు 150 మంది పేద పిల్లలకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. పిల్లలకు ఆప్యాయంగా భోజనం వడ్డిస్తూ వారి ఆనందంలో తల్లిదండ్రులు భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. తన కుమారుడు గణేష్ గౌడ్ ప్రస్తుతం లండన్‌లో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నాడని తెలిపారు. కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకుని స్వస్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పేద పిల్లలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కుటుంబ వేడుకను సమాజ సేవతో ముడిపెట్టి, పేద పిల్లలతో సంతోషాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.తన కుమారుడు గణేష్ గౌడ్ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చిరకాలం జీవించాలని సాయిబాబాను ప్రార్థించినట్లు దుర్గాప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి ఆలయ సిబ్బంది, భక్తులు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణంలో మరో రెండు రోడ్ల విస్తరణ నిర్మాణం

- **సుల్తానాబాద్ అభివృద్ధికి నిరంతరం కృషి.**
- **ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.**



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్,/ సెప్టెంబర్ 1 / అక్షరం న్యూస్,

సుల్తానాబాద్ పట్టణంలోని శివాలయం నుండి హనుమాన్ ఆలయం వరకు నిర్మించిన సిసి రోడ్డు పనులతో పాటు హనుమాన్ టెంపుల్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డును, రజక నగర్ లోని ఇంటర్నల్ రోడ్లను మంగళవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ హనుమాన్ టెంపుల్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డును 40 ఫీట్లగా విస్తరించి బీటీ రోడ్డును నిర్మించినట్టు తెలిపారు. రజక నగర్ లోని ఇంటర్నల్ రోడ్లను ఈ ప్రాంతంలో నివాసం ఉన్న వారి కోరిక మేరకు 14 ఫీట్లు విస్తరించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. మజీద్ నుండి గట్టపల్లి రోడ్డు వరకు నిర్మాణ దశలో ఉన్న రోడ్డు పనులు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో అమృత్ పథకం కింద చేపట్టిన మంచినీటి పథకం పనులు వేగవంతంగా నడుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు -- పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలి

- **మండల ఉపాధ్యక్షుడు సంపత్ రెడ్డి**



మద్నూర్ / సెప్టెంబర్ 01 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ల బృందం సభ్యులు మధ్యాహ్న భోజనం సమయం లో సి పి ఎస్. రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని నల్ల బ్యాడ్జిలు కట్టుకొని నిరసనలు తెలిపారు. సిపిఎస్ యూనియన్ మండల ఉపాధ్యక్షుడు సంపత్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్ మాట్లాడుతూ ?రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ భవిష్యత్తు భద్రత కోసం ఒకే గొంతుకతో డిమాండ్ చేస్తున్నారు --- "కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) తక్షణమే రద్దు చేయాలి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలని కోరారు.

### పింఛన్ అనేది భిక్ష కాదు... ఉద్యోగుల హక్కు!

దశాబ్దాల పాటు ప్రభుత్వ సేవలో తమ జీవితాన్ని ధారపోసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత గౌరవప్రదమైన జీవితాన్ని అందించడమే పాత పెన్షన్ విధానం యొక్క ముఖ్య ఉద్దేశం. కానీ, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు మార్కెట్ హెచ్చుతగ్గులపై ఆధారపడి తీవ్ర అభద్రతాభావంలోకి నెట్టబడింది.

### సీపీఎస్ ఎందుకు వద్దంటే?

ఆర్థిక భద్రత లేకపోవడం: సీపీఎస్ కింద వచ్చే పెన్షన్ మొత్తం స్టాక్ మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. దీనివల్ల రిటైర్ అయిన ఉద్యోగులకు నెలకు వచ్చే పింఛన్ చాలా స్వల్పంగా ఉంటూ, వారి జీవన విధానానికి ఏమాత్రం సరిపోవడం లేదు.

### డి.ఎ. వర్తించకపోవడం:

పాత పెన్షన్ మాదిరిగా సీపీఎస్‌లో కాలానుగుణంగా పెరిగే కరువు భత్యం (డిఏ) సౌకర్యం ఉండదు.?కుటుంబ భద్రత లోపించడం: ఉద్యోగి అకాల మరణం చెందితే పాత పెన్షన్ ద్వారా వచ్చే ఫ్యామిలీ పెన్షన్ రక్షణ సీపీఎస్‌లో పూర్తిస్థాయిలో లభించడం లేదు.

### పాత పెన్షన్ ఎందుకు కావాలంటే?

స్థిరమైన ఆదాయం: చివరి జీతంలో 50% మొత్తం స్థిరమైన పెన్షన్‌గా అందుతుంది.?సామాజిక భద్రత: రిటైర్మెంట్ తర్వాత వైద్య సదుపాయాలు, క్రమం తప్పకుండా పెరిగే ( డిఎ ) తో వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుంది. ?కుటుంబానికి కొండంత అండ: ఉద్యోగికి ఏదైనా అపశృతి జరిగితే వారి కుటుంబానికి ఆర్థిక భద్రత లభిస్తుంది.

### ప్రభుత్వానికి విజ్ఞప్తి:

ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయి. మన రాష్ట్రంలో కూడా లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలి. ఉద్యోగుల ముఖాల్లో ఆనందం నింపేలా సీపీఎస్ రద్దుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆశిస్తున్నాం.ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి! సీపీఎస్ రద్దు -- పాత పెన్షనే ముద్దు! అని జిల్లా వ్యాప్తంగా ఉద్యోగస్థులు తమ యొక్క హక్కులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్, లెక్చరర్ల బృందం సభ్యులు జూబ్బ?ర్వార్ గంగాధర్, సీపీఎస్ మండల ఉపాధ్యక్షుడు సంపత్ రెడ్డి, ఖయ్యుమ్, పత్తి శ్రీనివాస్, ధనంజయ్, విశ్వజిత్, డాక్టర్. మల్లేష్, నాగరాజు, సంజయ్ కుమార్, నికిత, నాన్ టీచింగ్ సభ్యులు పండరి, బాబు రావు, హుస్సేన్ పఠాన్, ఫహీమ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణకు ఉపాధ్యాయుల నిరసన



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్:

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని కోరుతూ జమ్మికుంట మండలంలోని జెడ్పీహెచ్ఎస్ (బాలుర), కొరపల్లి జెడ్పీహెచ్ఎస్, మాచనపల్లి పాఠశాలల్లో ఉపాధ్యాయులు మంగళవారం రోజున నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటండి.. లక్ష్యాన్ని చేరుకోండి

- **మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్,/ సెప్టెంబర్ 1 / అక్షరం న్యూస్.

విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటి తమ లక్ష్యాలను చేరుకోవాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.మంగళవారం సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి అవకాశాలు లభిస్తాయని వివరించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. గెలుపోటములు సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మంగళవారం బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సురేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియ సంజీవ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, తిరుపతి, పేట కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ఖేల్ ఇండియా కోచ్ గెల్లు మధుకర్,వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, శ్రీవాణి, సంధ్య, వెంకటలక్ష్మి, అంజలి,బొల్లి సత్యనారాయణ, శివ, సతీష్, జ్యోతి, ఇక్బాల్, సంపత్, రాజేష్, సునీత, అజ్జు, రాకేష్, రాజు, అజయ్,తో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవన విధానంతోనే శ్రేష్ఠ భారత్ నిర్మాణం

- **ఎన్‌టీపీసీ టౌన్‌షిప్‌లో "మేరా భారత్ -- శ్రేష్ఠ భారత్" స్మార్ట్ లివింగ్ కార్యక్రమం**



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడంతో పాటు దేశ ఐక్యత, జాతీయ సమైక్యత భావాలను పెంపొందించాలనే మంగళవారం ఉద్దేశంతో ఎన్‌టీపీసీ టౌన్‌షిప్‌లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో "మేరా భారత్ -- శ్రేష్ఠ భారత్" స్మార్ట్ లివింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతారనే సందేశాన్ని కార్యక్రమం అందించింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పోలీసు అధికారులు రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. కృష్ణ కుమార్, ఎన్ టి పి సి ఎస్ ఐ టీ. ఉదయ్ కిరణ్ పాల్గొని విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన జీవనశైలి, శారీరక చురుకుదనం, వ్యాయామం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు. ఆరోగ్యకర జీవన విధానం వ్యక్తిగత ఆరోగ్యానికే పరిమితం కాకుండా సమాజ ప్రగతికి కూడా కీలకమని పేర్కొన్నారు. అదే విధంగా దేశంలోని భిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతుల మధ్య ఐక్యతను పెంపొందించడం ద్వారా బలమైన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందనే భావనను విద్యార్థుల్లో నింపారు.కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీపీసీ టౌన్‌షిప్‌లో నిర్వహించిన సైకిల్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సైకిల్ వినియోగం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చనే సందేశాన్ని ఈ ర్యాలీ చాటిచెప్పింది. ఈ నేపథ్యంలో "మేరా భారత్ -- శ్రేష్ఠ భారత్" కార్యక్రమం ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, దేశ ఐక్యత అనే మూడు ముఖ్యమైన అంశాలను విద్యార్థుల దైనందిన జీవితంతో అనుసంధానించిన కార్యక్రమంగా ప్రాధాన్యత సంతరించుకుంది.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదయ్ కుమార్, పరిపాలన అధికారి నరేంద్ర కుమార్, డీన్ రమేష్, ప్రాథమిక విభాగం ఇన్‌చార్జి శైలజ, శారీరక విద్యా ఉపాధ్యాయులు శృతి, రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ఉపాధ్యాయుల శాంతియుత నిరసన




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 01/అక్షర న్యూస్:

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జమ్మికుంట మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట ఉపాధ్యాయులు శాంతియుత నిరసన చేపట్టారు.విరాళాల ఆధారిత పింఛను పథకాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ నల్ల గుర్తులు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో 2003 ఉపాధ్యాయ నియామక పరీక్ష ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పింఛను విధానాన్ని వర్తింపజేశారని తెలిపారు. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా 2003 ఉపాధ్యాయ నియామక పరీక్ష ఉపాధ్యాయులకు, ఆ తరువాత నియమితులైన ఉపాధ్యాయ, ఉద్యోగ మిత్రులందరికీ పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ ఐక్య వేదిక అధ్యక్షులు దబ్బెట రవీందర్, జమ్మికుంట మండల ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎం. నాగరాజు స్వామి, ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సభ్యులు, జమ్మికుంట మండల ప్రజాతంత్ర ఉపాధ్యాయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్య మండల అధ్యక్షులు కుమారస్వామి, ఎల్. తిరుపతి, కుర్ర సమ్మయ్య, ఏ. తిరుపతి, బి. రాజు, ఆర్. సుజాత మరియు సమూహా వనరుల వ్యక్తులు పాల్గొన్నారు.

## డాన్సర్ గట్టు సాయి కుటుంబానికి జిల్లా నృత్య కళా సమాఖ్య చేయూత

- **కుటుంబ సభ్యులకు 11వేల నగదు 50 కిలోల బియ్యం అందజేత.**



మంచిర్యాల జిల్లా/మందమర్రి, సెప్టెంబర్ 1/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలో రిథశీ డాన్స్ అకాడమీకి చెందిన డాన్సర్ గట్టు సాయికిరణ్ ఇటీవల మరణించగా మంగళవారం మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య సభ్యులు వారి ఇంటికి వెళ్లి సాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాకారుల నుండి సేకరించిన మొత్తమును వారి కుటుంబ సభ్యులకు 11000 రూపాయలు నగదు 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్, సభ్యులు సీనియర్ డ్యాన్స్ మాస్టర్ రామగిరి అర్జున్, అడ్డగురి లక్ష్మణ్, కొండపర్తి సది, వేల్పుల రమేష్, రమేష్ యాదవ్, ప్రశాంత్, సీనియర్ కళాకారుడు బబ్బేర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ జన్మదిన వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 01/ అక్షరం న్యూస్ :

జమ్మికుంట పట్టణంలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపెల్లి అన్వేష్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒగ్గు రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఒడితెల ప్రణవ్ బాబు ఆశయాల మేరకు పార్టీని బలోపేతం చేస్తూ, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఒగ్గు రమేష్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దిడ్డి రాము, పొనగంటి విష్ణు, యాట్ల సునీతఅశోక్, మాచర్ల రాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు భాగ్యతో పాటు ముస్కీ వీర్రాజు, కృష్ణ,పుల్లూరి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

- **బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్**

కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 01/ అక్షరం న్యూస్:

తెలంగాణ బీజేపీ భవన్ ముందు కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు ని అరెస్టు చేయడాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమై, ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని రాజేష్ ఠాకూర్ ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఉన్న హక్కులను కాలరాయడం, బీజేపీ నాయకులను అక్రమంగా అడ్డుకోవడం, అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహన వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ని అరెస్టు చేయడం ద్వారా బీజేపీ గొంతును నొక్కగలమని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే అది వారి భ్రమ మాత్రమేనని రాజేష్ ఠాకూర్ అన్నారు. ఒక



నాయకుడిని అరెస్టు చేస్తే వందలాది మంది కార్యకర్తలు ముందుకు వస్తారని, బీజేపీ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం కాంగ్రెస్ వల్ల కాదని స్పష్టం చేశారు.నల్లగొండలో బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన ఘటనలపై న్యాయం కోసం పోరాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకోవడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు, అక్రమ అరెస్టులకు బీజేపీ భయపడే ప్రసక్తే లేదని, ప్రజల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని రాజేష్ ఠాకూర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లి, ప్రతి సమస్యపై ప్రజల తరఫున పోరాటం చేస్తామని తెలిపారు."బీజేపీ నాయకులను అరెస్టు చేసి ఉద్యమాలను ఆపలేరు.. అక్రమ కేసులు పెట్టి కార్యకర్తలను భయపెట్టలేరు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించే వరకు బీజేపీ పోరాటం ఆగదు" అని రాజేష్ ఠాకూర్ హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన అన్నారు.

# పాత పెన్షన్ అమలు కోసం తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగుల నిరసన

మద్నూర్ / సెప్టెంబర్ 01 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ తహసీల్ కార్యాలయ సిబ్బంది తమ హక్కులను కల్పించాలని తహసీల్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిలు కట్టుకొని నిరసన తెలిపారు. (సి పి.యస్.) రద్దు చేసి ఓ. పి. యస్. పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న (పి.ఆర్.సి) ని వెంటనే ప్రకటనను అమలు చేయాలని, అదే విధంగా పెండింగ్‌లో ఉన్న (డి.ఏ ) లను విడుదల చేసి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు మంగళవారం మద్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు నిరసన తెలిపారు.భోజన విరామ సమయంలో కార్యాలయం ముందు చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేన్ఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు రవికుమార్ మాట్లాడుతూ, ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించే ( ఓపియస్) విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారందరికీ పెన్షన్ భరోసా లేకుండా చేసిన (సి. పి. యస్ ) విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. అదేవిధంగా 11వ (పి.ఆర్.సి ) ప్రకటనను వెంటనే అమలు చేయడంతో పాటు, ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ ( డి. ఏ) బకాయిలను కూడా వడ్డీతో సహా చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్నా, వారి సమస్య లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో మద్నూర్ మండల నాయబ్ తహశీల్దార్ లు ఖలీద్, శివ రామకృష్ణ, గిర్దావర్ మురళిధర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది బాలరాజు , కావేరి, ప్రవీణ్, దశరథ్, (జి. పి. ఓ ) ల మండల అధ్యక్షులు సత్యం, నాయకులు సంతోష్, బాబు, సురేష్, నర్సింలు, రంజిత్, సంగమ్మ, మరియు మండల రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ మాసంలో 105 శాతం బొగ్గు ఉత్పత్తి

- **మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 1/ అక్షరం న్యూస్ –:

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆగస్టు--2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత మరియు కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, గడిచిన ఆగస్టు మాసంలో మందమర్రి ఏరియా 105% బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 102% ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని పూర్తి చేసిందని వివరించారు. కేకే ఓసిపి ముంపు ప్రాంతమైన దుబ్బగూడం వాసులకు సింగరేణి ?ఆర్ అండ్ ఆర్ కాలనీలో రెండు గుంటల స్థలమును సింగరేణి యాజమాన్యం ఇవ్వడం జరిగింది. ఆ యొక్క ఆర్ అండ్ ఆర్ కాలనీలో మొదటి నూతన గృహప్రవేశం ఈ మధ్యనే జరిగినది అలాగే అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా పరిశీలించినము. అలాగే కొద్ది రోజుల్లో అక్కడ కొత్త కాలనీ ఏర్పడబోతుందన్నారు. అండర్ గ్రౌండ్ (అంతర్గత) గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి కొంత విఘాతం కలుగకుండ,ఈ సమస్యను అధిగమించడానికి యూనియన్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ?ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న రామకృష్ణాపురం ఓసిపి అటవీ శాఖ పరిమిషన్ల ఫైనల్ క్లియరెన్స్ లో ఉన్నవన్నారు. ఉద్యోగులు మరియు అధికారుల సహాయ సహకారాలతో




అండర్ గ్రౌండ్ గనులలో వంద శాతం ఉత్పత్తి సాధించేలా, అలాగే ప్రతి ఒక్కరూ రక్షణ మరియు నాణ్యతతో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ప్రతి నెలా వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు పర్సనల్ అధికారులతో సమీక్షా సమా వేశాలు నిర్వహిస్తు న్నామన్నారు. సింగరేణి ఉద్యోగులకు సీ.ఎం.పి.ఎఫ్ మరియు పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకం గా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అంతేకాకుండా 'ప్రయాస్' విధానం: కొత్తగా పెన్షన్ క్లెయిమ్‌లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు 'ప్రయాస్' అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్‌లన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ 'జీరో పెండింగ్' లక్ష్యాన్ని చేరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. గనులలో క్యాంటీన్ వంటి పలు అంశాలపై ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డీజీఎం సిహెచ్. అశోక్, కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలి

- **చలో ఢిల్లీ సభలో సీపీఐ నేతల పిలుపు.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 1/అక్షరం న్యూస్ –:

దేశంలో ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని సీపీఐ మందమర్రి మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన "మార్పు కావాలి" భారీ బహిరంగ సభకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని విమర్శించారు. కార్మికులు, రైతులు, కూలీలు, యువత, మహిళలు, పేదల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వాలు అండగా నిలవడం దుర్మార్గమని మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్మిక హక్కులపై దాడులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోని పాలనకు చరమగీతం పాడి, ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకున్న ప్రత్యామ్నాయ విధానాల



కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మార్పు కోసం నినాదాలు మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజల హక్కులపై దాడి జరిగితే చూస్తూ ఊరుకోం.. ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడతాం.. దేశంలో నిజమైన మార్పు కోసం ఐక్య పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తాం" అని వనం సత్యనారాయణ, కామెర దుర్గారాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మందమర్రి మండల సహాయ కార్యదర్శి తాళ్లపల్లి వీరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంటోనీ దినేష్, సిపిఐ మందమర్రి మండల ప్రచార కార్యదర్శి రోడ్డ నరేష్, సిపిఐ క్యాతనపల్లి మున్సిపాలిటీ 6 వార్డ్ కౌన్సిలర్ మద్దెల శంకర్, తాళ్ల పెల్లి మధుకర్ సిపిఐ సీనియర్ నాయకులు, చిల్ల పోశం తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన రామగిరి ఆర్ఎంపీ, పీఎంపీల కల

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌లకు కృతజ్ఞతలు
- మంత్రి చొరవ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి సహకారంతో భవన నిర్మాణానికి నిధుల మంజూరు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్:

ఎన్నో ఏళ్లుగా రామగిరి మండల ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదురుచూస్తున్న భవన నిర్మాణ కల ఎట్టకేలకు సాకారమైంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో పాటు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కృషితో భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు పనులు ప్రారంభం కావడంతో రామగిరి ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తిరుపతి యాదవ్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ల తమ కలను సాకారం చేసేందుకు చొరవ చూపిన మంత్రి శ్రీధర్ బాబుకు, నిధుల మంజూరులో సహకరించిన తిరుపతి యాదవ్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్, రామగిరి ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గండి పైడయ్య, క్యాషియర్ సందీప్‌తో పాటు రామగిరి మండల ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి...

- హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మున్సిపల్ పాలకవర్గం.
- సానుకూలంగా స్పందించిన మంత్రి...



కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 01/ అక్షరం న్యూస్:

హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ తన నివాసంలో కలిశారు హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు..సానుకూలంగా స్పందించిన మంత్రి హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,దానికి తగ్గట్టుగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జాతీయ పోషకాహార వారోత్సవాలు

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్**



కరీంనగర్/జమ్మికుంట/ సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్ :

సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జరుగుతున్న జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు "సమతుల ఆహారం – ఆరోగ్యకర జీవితం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థినులకు ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సతీష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. బహుమతులుగా శంకర నారాయణ డిక్షనరీలను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సతీష్ మాట్లాడుతూ... "మన ఆరోగ్యానికి అసలైన బలం మనం తీసుకునే పోషకాహారమే. కేవలం కడుపు నిండడం ముఖ్యం కాదు, శరీరానికి అవసరమైన పోషకాలు అందడం ముఖ్యం. పిల్లల ఎదుగుదలకు, పెద్దల ఆరోగ్యానికి పోషకాలు ఎంతో అవసరం. రుచి కోసం కాకుండా రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం సమతుల ఆహారం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన డి. హర్షిత, సిహెచ్. ఆశ్రిత, పి. సహస్ర, ఎన్. లిఖిత, ఎం. మోక్షజ్ఞ లను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి

- ఎంఈఓ విడుపు శ్రీనివాస్



కరీంనగర్/హుజురాబాద్/, సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్:

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటు సంతోషకరమని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చెల్పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పదాలను చదివించి వారి చదవగలిగే సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం, సంఖ్యా పరిజ్ఞానం వంటి ప్రాథమిక నైపుణ్యాలను చిన్నతనం నుంచే బలోపేతం చేయాలన్నారు. పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రమాదేవి, ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, రాజు, ఆశ్రిత, సీఆర్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ల ఉత్తర్వులు అందజేత



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 1/ అక్షరం న్యూస్ –:

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ ఆఫీస్ ఆర్డర్లను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ... ప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు క్రమశిక్షణతో, చక్కటి ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఉద్యోగులు ఇటువంటి ఉన్నతమైన ప్రమోషన్లు మరెన్నో సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ?జూనియర్ అకౌంటెంట్స్ (టి అండ్ ఎస్ 'బి' నుండి 'ఎ' గ్రూప్): పోతు రమ్యసుధా, ఆకునూరి సంపత్. ?అసిస్టెంట్ చైర్మన్ (టి అండ్ ఎస్ 'ఎఫ్' నుండి 'ఈ' గ్రూప్): ఎస్.కె. తాజుద్దీన్, సిహెచ్. వెంకట కృష్ణంరాజు. ?ఆఫీస్ అటెండెంట్ (టి అండ్ ఎస్ 'హెచ్' నుండి 'జి' గ్రూప్): సిరికొండ సీతమ్మ, ఆరుట్ల రమేష్ , ప్రమోషన్ పొందారు. ?ఈ కార్యక్రమంలో డిజిఎమ్ (పర్సనల్) సిహెచ్. అశోక్, ఏజిఎమ్ ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డిజిఎమ్ (సర్వే) బుఖ్య దేశాయ్, సీనియర్ పిఓ సురేందర్, ఆఫీస్ సూపరింటెండెంట్ (పర్సనల్) రాయలింగు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ పోస్టులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్:

హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 16 అంగన్వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం నుండి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభమైందని సిడిపిఓ సుగుణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతితో పాటు వెరిఫికేషన్ సభ్యుల బృందం పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపట్టిందని పేర్కొన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని గొడిశాల-1, గొడిశాల-2, సైదాపూర్-1, సైదాపూర్-2, శాలపల్లి అంగన్వాడీ కేంద్రాల టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ నిర్వహించామని తెలిపారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కుమ్మరి వాడ, సైదాపూర్ మండలం దుద్దెనపల్లి-1, సర్వాయిపేట అంగన్వాడి అభ్యర్థులకు 2 బుధవారం సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ అమరేందర్ పదవీ విరమణ

- శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు




రామగిరి,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్):

కరీంనగర్‌లో మంగళవారం నిర్వహించిన మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ అమరేందర్ పదవీ విరమణ కార్యక్రమానికి పలువురు కాంట్రాక్టర్లు, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేస్తున్న సీఈ అమరేందర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలను కొనియాడుతూ, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకుడు కిషన్‌రెడ్డి, కాంట్రాక్టర్లు భయ్యా కొమురయ్య, కొండవేన ప్రభాకర్ యాదవ్, మైదం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాన సేవల్లో సదాశయ స్ఫూర్తిదాయకం..!

- 1,645 నేత్రదానాలు చేయించడం అభినందనీయం: డాక్టర్ సుపర్ణ
- సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులను సత్కరించిన వాసన్ ఐ బ్యాంక్ సంస్థ



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబరు ఒకటి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేత్ర, అవయవ, శరీరదానాలపై 18 ఏళ్లుగా సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ అండ్ విజువల్ ఇంపైర్మెంట్ (ఎన్‌పీసీబీ అండ్ వీఐ) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుపర్ణ ప్రశంసించారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఇప్పటి వరకు 1,645 నేత్రదానాలు చేయించడం అభినందనీయమన్నారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డాక్టర్ సుపర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులను సత్కరించి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ... కాళోజీ నారాయణరావు నేత్ర, దేహదాన స్ఫూర్తితో 2008 అక్టోబరు 2న సదాశయ ఫౌండేషన్ ఏర్పాటైందన్నారు. గత 18 ఏళ్లుగా నేత్ర, అవయవ, శరీరదానాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1,645 నేత్రదానాలు, 160 దేహదానాలు, 95 అవయవదానాలు చేయించినట్లు వివరించారు. నేత్ర, అవయవ, శరీరదానాల కోసం స్వచ్ఛందంగా పనిచేస్తున్న సంస్థలకు, దాతల కుటుంబాలకు ప్రభుత్వం మరింత సహకారం అందించాలని కోరారు. ప్రతి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎల్లవేళలా నేత్రాలను సేకరించే సాంకేతిక నిపుణుడిని నియమించాలని సూచించారు. దీనివల్ల నేత్రదానాలను మరింతగా ప్రోత్సహించడంతోపాటు కార్నియల్ అంధత్వ నివారణకు మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. డాక్టర్ సుపర్ణ మాట్లాడుతూ.. సదాశయ ఫౌండేషన్ గత 18 ఏళ్లుగా నేత్ర, అవయవ, శరీరదానాలపై చేస్తున్న కృషిని అభినందించారు. కార్నియల్ అంధత్వ నివారణకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు టి.శ్రవణ్‌కుమార్, సీహెచ్.లింగమూర్తి, డాక్టర్ మేరుగు భీష్మాచారి, దీటి వెంకటస్వామి, సీహెచ్.దళపతి, కె.శంకర్రావు, జి.కుమారస్వామి, కె.రామచంద్రారెడ్డి, వి.శ్రీనివాస్, క్యాతం మల్లేశం, డాక్టర్ వేణు, ఎల్.రాజమౌళి, కె.సమ్మయ్య, కనకయ్య, ఎల్.రాజలింగయ్య, పి.నాగేశ్వరరావులను డాక్టర్ సుపర్ణ, వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్‌కుమార్, వాసన్ ఐ ఆసుపత్రి కార్నియల్ సర్జన్ డాక్టర్ శ్రీవిన్య ఘనంగా సన్మానించి అభినందించారు.

# ఢిల్లీలో రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

- **ముఖ్యమంత్రి పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి.. అధిష్ఠానంతో కీలక అంశాలపై చర్చకు అవకాశం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలువురు ముఖ్య నేతలు, తెలంగాణకు చెందిన నాయకులు కూడా ముఖ్యమంత్రిని కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ, శాఖల పునర్వ్యవస్థీకరణ, పార్టీ వ్యవహారాలు, రానున్న అసెంబ్లీ సమావేశాలు తదితర అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానంతో ఆయన చర్చించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న స్థానాల భర్తీతో పాటు అవసరమైన మార్పులు, రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, పార్టీ--ప్రభుత్వ సమన్వయం వంటి అంశాలపై అధిష్ఠాన పెద్దలతో సంప్రదింపులు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై అధిష్ఠానం దృష్టి సారించిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పార్టీ అగ్రనేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.



మంత్రివర్గ విస్తరణ, నాయకుల మధ్య సమన్వయం, పార్టీ బలోపేతం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. మరోవైపు రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి, పరిపాలనా అంశాలపైనా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో ముఖ్యమంత్రి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణకు రావాల్సిన నిధులు, వివిధ కేంద్ర పథకాల అమలు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రులను కలిసి చర్చించే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి ఢిల్లీకి చేరుకున్న సందర్భంగా హర్కర వేణుగోపాల్‌రావు స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి ఆత్మీయ స్వాగతం పలకడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రితో కొద్దిసేపు మాట్లాడిన ఆయన ఢిల్లీ పర్యటన వివరాలు, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో ఎలాంటి నిర్ణయాలు వెలువడతాయన్న దానిపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానంతో జరిగే చర్చల్లో స్పష్టత వచ్చే అవకాశముందన్న ప్రచారం సాగుతోంది. రాష్ట్ర రాజకీయ పరిణామాల నేపథ్యంలో రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కీలకంగా మారింది.

## 71 మంది బాలికలకు ఎన్టిపిసి సైకిళ్ల పంపిణీ.. యోగా, ఆత్మరక్షణ శిక్షణ ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పాటునందించడంతో పాటు వారి శారీరక, మానసిక వికాసానికి ప్రోత్సాహం అందించేందుకు ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 71 సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాలకు రాకపోకలు సులభతరం చేయడంతో పాటు విద్యార్థుల చదువుకు ఈ సైకిళ్లు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

అదే కార్యక్రమంలో 8, 9వ తరగతి విద్యార్థులకు యోగా, ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీప్తి మహిళా సమితి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధి, శారీరక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎన్టీపీసీ రామగుండం సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా నిరంతరం కృషి చేస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు




## జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి జాతీయ స్థాయి గుర్తింపు



కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 01/ అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (పల్లె దవాఖాన) కు జాతీయ స్థాయి గుర్తింపు సర్టిఫికెట్ కోసం నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసెస్‌మెంట్ (ఎన్ క్యూ ఏ ఎస్) బృందం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నాణ్యత ప్రమాణాల పరిశీలన చేపట్టింది. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పేషెంట్లకు అందిస్తున్న మందులు, వైద్య సేవల తీరును ఎన్‌క్యూఏఎస్ బృందం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షించింది. పరిశీలన అనంతరం త్వరలో జాతీయ స్థాయి గుర్తింపు సర్టిఫికెట్ మంజూరు కానుందని డిప్యూటీ డీహెచ్‌ఎంఓ డాక్టర్ ప్రభుదాస్ తెలిపారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలకు జాతీయ స్థాయి గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ టీం ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి ఆఫీసర్స్ డాక్టర్ దినేష్ కుమార్, డాక్టర్ జార్జ్ ఇమ్మాన్యుయేల్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పోల్నేని అజయ్ రావు, వైద్యాధికారులు డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, సీహెచ్‌ఓ దిలీప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డీపీఓ స్వామి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, క్వాలిటీ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, సూపర్‌వైజర్ కొండపాక సదానందం, క్వాలిటీ అసిస్టెంట్ అఖిల్, ఏఎన్‌ఎంలు వాణి, మంజుల, శ్రీముఖి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్య కార్మికులందరినీ అన్‌ఫిట్ చేయాలి





- **నెలకు రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలి టీబీజీకేఎస్**

రామగిరి, సెప్టెంబర్ 1 (అక్షరం న్యూస్): సింగరేణిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు మెడికల్ ఇన్‌వాల్యుడేషన్ నిర్వహించి అన్‌ఫిట్ చేయాలని, ప్రతినెలా కనీసం రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. యూనియన్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, కేంద్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఆర్జీ-3, ఏపీఏ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఓసీపీ-1, ఓసీపీ-2, అడ్రియాల ప్రాజెక్టు తదితర గనుల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయా గనుల మేనేజర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గనుల్లో పనిచేస్తూ తీవ్ర అనారోగ్యాలు, ప్రమాదాలకు గురైన కార్మికులను మెడికల్ ఇన్‌వాల్యుడేషన్ చేయకపోవడం అన్యాయమన్నారు. గతంలో మెడికల్ ఇన్‌వాల్యుడేషన్ ద్వారా కార్మిక కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించి ఆదుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం మెడికల్ బోర్డులు క్రమం తప్పకుండా నిర్వహించకపోవడంతో అనారోగ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

నెలకు రెండు లేదా మూడు మెడికల్ బోర్డులు నిర్వహించి, అనారోగ్యంతో ఉన్న అర్హులైన కార్మికులను అన్‌ఫిట్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు సమర్పించిన వినతిపత్రాన్ని కంపెనీ చైర్మన్‌కు పంపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, డివిజన్ నాయకులు, పిట్ సెక్రటరీలు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా సజావుగా జరగాలి

- **సింగరేణి సంస్థకు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదేశాలు**




జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: దేశంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రభుత్వరంగ బొగ్గు ఉత్పత్తి సంస్థలను ఆదేశించారు. సింగరేణి సంస్థ కూడా తనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎప్పటిలాగే నిరంతరాయంగా బొగ్గు అందించాలని సూచించారు. మంగళవారం సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థలతో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపై కేంద్ర మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. దేశంలోని 28 థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద ప్రస్తుతం తక్కువ స్థాయిలో బొగ్గు నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆయా విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేస్తున్న ప్రభుత్వ సంస్థలు తక్షణమే స్పందించి, బొగ్గు కొరత ఏర్పడకుండా రవాణాను పెంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన మేరకు బొగ్గును సరఫరా చేస్తున్నామని తెలిపారు. దేశంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులోనూ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు అందించేందుకు సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, కొత్తగూడెం ప్రధాన కార్యాలయం నుంచి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో పెన్షన్ విద్రోహ దినం



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 1: అక్షరం న్యూస్: టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేరేడుచర్ల మండలంలో సోమవారం పెన్షన్ విద్రోహ దినాన్ని నల్లబ్యాడ్జీలు ధరించి నిర్వహించారు. మండల విద్యా వనరుల కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. 'సీపీఎస్ అంతం--టీఎస్‌యూటీఎఫ్ పంతం, పాత పింఛన్ విధానం అమలు చేయాలి' అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా జెడ్పీహెచ్‌ఎస్ నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలన..!

**●420 విపల బాకీ కార్డుల పంపిణీ**

**●బిఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా**



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిరసనగా బుధవారం జరిగే ధర్నాలు పార్టీ శ్రేణులు నియోజకవర్గ ఇన్చార్జిలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా విజ్ఞప్తి చేశారు. బాకీ కార్డుల పంపిణీ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యులు శంభీపూర్ రాజు హాజరు కానున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాలు వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు 02-09-2026 న ఉదయం 9.30 గంటలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్, నానక్ రామ్ గూడ లో బాకీ కార్డుల పంపిణీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని బిఆర్ఎస్ శేరిలింగంపల్లి నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా తెలిపారు. ఉదయం 9.30 గంటలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల వైఫల్యాలను ఎండగడుతూ భారీ ధర్నా నిర్వహించడం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని, రైతులకు, మహిళలకు, యువతకు, విద్యార్థులకు, వృద్ధులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ప్రజలకు వివరించడం జరుగుతుంది. 420 హామీల వైఫల్యంపై ప్రతి ఇంటికి బాకీ కార్డులను పంపిణీ, శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ భారత రాష్ట్ర సమితి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొమిరిశెట్టి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు.

## కుర్చపల్లిలోపేకాటరాయుళ్ల అరెస్టు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 01: మండలంలోని కుర్చపల్లి గ్రామ శివారు నల్లకుంట చెరువు వద్ద పేకాట ఆడుతున్న అయిదుగురిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పోలీసులు 3 వేల 860 రపాయలు, 4 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనంతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రవ మంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్, కానిస్టేబుళ్లు మల్లెల యుగంధర్, తుమ్మల సాయికృష్ణ, మొంటె రాజేష్ పాల్గొన్నారు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో "సర్" సర్వసభ్య సమావేశం

**●ఈఆర్వో నారాయణ్ అమిత్ ఐఏఎస్**



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్-2026) ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి, ఐఏఎస్ ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో సర్వపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఏఈఆర్ఓ) వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈఆర్వో నారాయణ్ అమిత్ మలేంపాటి మాట్లాడుతూ..ఓటర్ల జాబితా పారదర్శకత నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల సహకారం, ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి మరణించిన/వలస వెళ్లిన (ఏఎస్డిడి) ఓటర్ల గుర్తింపు ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఓలకు) ద్వారా రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఫారాల పరిశీలన వేగవంతం, క్షేత్రస్థాయిలో అందుతున్న ఎన్యుమరేషన్ ఫారాలు (ఫారం 6, 7, 8) డిజిటలైజేషన్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బీఎల్ఓలకు ఆదేశాలు: బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలకు) ప్రతి ఇంటిని సమగ్రంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన పలు అనుమానాలను, ఫిర్యాదులను ఈఆర్వో పరిశీలించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత ఏఈఆర్ఓ లకు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని, ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ప్రజలు, పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సూపరింటెండెంట్లు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ లో గ్రామకంఠం సర్వే పనులు పరిశీలన

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామకంఠం సర్వే పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. ప్రభుత్వము రత్నాపూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద గ్రామ సరిహద్దులు,గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, పట్టా భూములు సరిహద్దులు నిర్ణయిస్తున్నారు. దీనిలో భాగంగా మంథని ఏరియా డి ఐ (సర్వే) రమేష్ ,లైసెన్స్ సర్వేయర్ ఈసారపు మహేందర్, పడాలకృష్ణులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, జిపిఓ పెరక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## గుడి దొంగకు సంకెళ్లు వెండి ఆభరణాలు స్వాధీనం

**అరెస్ట్ చేసిన ఎన్‌టీపీసీ పోలీసులు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరి భవన్ ముందు ఉన్న భక్త ఆంజనేయస్వామి ఆలయంలో వెండి ఆభరణాల చోరీకి పాల్పడిన నిందితుడిని ఎన్‌టీపీసీ పోలీసులు అరెస్టు చేశారు. ఆలయ పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. గత నెల మూడో తేదీన ఆలయంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందింది. ఆలయ తలుపులకు కన్నం వేసి లోపలికి ప్రవేశించిన నిందితుడు స్వామివారికి చెందిన సుమారు 77 తులాల వెండి ఆభరణాలతో పాటు హనుమాన్ ఉత్సవ కాంస్య విగ్రహం, రెండు పెద్ద కాంస్య దీపాలు, మంగళహారతి తదితర వస్తువులు, రూ.1,000 నగదును చోరీ చేసి పరారయ్యాడు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. గతంలోనూ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తే ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ చేసిన వస్తువుల వివరాలు వెల్లడించాడు. దీంతో అతని వద్ద నుంచి సుమారు 77 తులాల వెండి ఆభరణాలు, హనుమాన్ ఉత్సవ కాంస్య విగ్రహం తదితర చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.చాకచక్యంగా దర్యాప్తు నిర్వహించి నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న ఎన్‌టీపీసీ ఎస్సై ఉదయ్‌కిరణ్ పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## పంట సాగు పంటల పై వచ్చే చీడపీడల నివారణపై అవగాహన కార్యక్రమం



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్

ఓదెల మండలం పోత్కపల్లి రైతు వేదిక పరిధిలో ఆత్మ ఆధ్వర్యంలో ఆర్ పి ఎల్ శిక్షణ లో భాగంగా సమీకృత వ్యవసాయం నూతన సాగు పద్ధతులు మరియు వానకాలం పంటలపై వచ్చే చీడపీడల నివారణపై అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు కునారం వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను మరియు ప్రస్తుతం ప్రధాన పంటలైన వరి పత్తి మరియు మొక్కజొన్న పంటలలో తీసుకోవాల్సిన ఎరువులు మరియు కలుపు యాజమాన్యం చీడపీడల నివారణ గురించి పలు సూచనలు అందజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమం కి విచ్చేసిన తెలంగాణ విజ్ఞాన కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సంపత్ మాట్లాడుతూ మొక్కజొన్న సాగులో కత్తెర పురుగు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు ఆరుతడి పంటల వల్ల కలిగే లాభాలు గురించి పలు సూచనలు చేశారుఈ సందర్భంగా శాస్త్రవేత్త లు మాట్లాడుతూప్రస్తుతం వరి పంటలో మోగి పురుగు సమస్య కనబడుతుందని దీని నివారణకు కార్ టాప్ ఏడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరానికి లేదా క్లోరాంత్రి 600 మిల్లీలీటర్లు ఎకరానికి లేదా ఐసోసైక్లోసిరం 128 మిల్లీలీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి అదేవిధంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి లేదా స్పైనటోరం 0.5 మిల్లీ లీటర్ నీటికి లేదా క్లోరాంతర నీలిప్రోలు 0.4 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి పత్తిలో పచ్చ దోమ నివారణకు లోని కామెంట్ 0.3 గ్రాములు లీటర్ నీటికి లేదా ఇమిడా క్లోపరేట్ 0.25ఎశ్రీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మరియు సర్పంచ్ అంబాలసారమ్మ అలాగే సింగిల్ విండో చైర్మన్ సుమన్ రెడ్డి ఏ ఈ ఓ లు మౌనిక కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు

## "అక్రమ" నిర్మాణాలపై ఉక్కు పాదం.

**●"అక్రమ నిర్మాణాలు" చేస్తే కూల్చుడే**

**●అక్రమ "స్లాబులను" కట్ చేస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది**



శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ బ్యూరో ప్రతినిధి: శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో మియాపూర్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపిన టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇకపై అక్రమ నిర్మాణాలు నిర్మించాలంటే పక్కాగా పర్మిషన్ తీసుకొని నిర్మించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. సెట్ బ్యాక్లు, పర్మిషన్లు లేకుండా అక్రమ అంతస్తులు నిర్మిస్తే బిల్డర్లు, యజమానులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం డాక్టర్ రెడ్డీస్ ఎంక్లేవ్ లో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. కూల్చివేత కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఎసిపి, టిపిఎస్, చైన్మెన్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ముద్ర రుణం పేరుతో రూ.6 లక్షలకు టోకరా

**●లోన్ ఇప్పిస్తామంటూ ఫోన్.. విడతలవారీగా నగదు వసూలు..**




హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్:-

ప్రధానమంత్రి ముద్ర యోజన కింద రుణం ఇప్పిస్తామని నమ్మించి ఓ వ్యక్తి నుంచి గుర్తుతెలియని వ్యక్తులు సుమారు రూ.6 లక్షలు వసూలు చేశారు. ఈ ఘటన భీమదేవరపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గట్లనార్సింగాపూర్‌కు చెందిన వడ్డేపల్లి జనార్దన్‌కు 2025 ఆగస్టు 15 నుంచి గుర్తుతెలియని వ్యక్తి పలుమార్లు ఫోన్ చేశాడు. తాను ప్రధానమంత్రి ముద్ర యోజన నుంచి మాట్లాడుతున్నానని రుణం మంజూరు చేయిస్తానని చెప్పాడు. ఇందుకు సర్వీస్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన జనార్దన్.. సూచించిన ఫోన్ నంబర్లకు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా విడతలవారీగా సుమారు రూ.6 లక్షలు పంపించాడు.అయితే నగదు చెల్లించినా రుణం మంజూరు కాలేదు. మరికొంత నగదు పంపితే రుణంతోపాటు గతంలో పంపిన డబ్బులు కూడా తిరిగి వస్తాయని నిందితుడు చెప్పడంతో జనార్దన్‌కు అనుమానం వచ్చింది. తాను మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎన్టీపీసీ రెండో యూనిట్‌లో అగ్నిప్రమాదం

త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం.. సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తతతో



అదుపులోకి మంటలుజ్యోతినగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులోని రెండో 200 మెగావాట్ల విద్యుత్ యూనిట్‌లో మంగళవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కోల్ మిల్లింగ్ ప్రాంతంలోని కోల్ క్రషింగ్ వద్ద ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో కొద్దిసేపు తీవ్ర ఆందోళన నెలకొంది.కోల్ క్రషింగ్ ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు పెద్దఎత్తున ఎగిసిపడటంతో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ప్రమాదంలో కోల్ మిల్లింగ్ ప్రాంతంలోని కొన్ని యంత్రాలు దెబ్బతిన్నట్లు తెలిసింది. అయితే అదృష్టవశాత్తూ అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు. సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తూ, అగ్నిప్రమాదానికి గల కారణాలపై పరిశీలన చేస్తున్నారు.: రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులోని రెండో 200 మెగావాట్ల విద్యుత్ యూనిట్‌లో మంగళవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కోల్ మిల్లింగ్ ప్రాంతంలోని కోల్ క్రషింగ్ వద్ద ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో కొద్దిసేపు తీవ్ర ఆందోళన నెలకొంది.కోల్ క్రషింగ్ ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు పెద్దఎత్తున ఎగిసిపడటంతో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ప్రమాదంలో కోల్ మిల్లింగ్ ప్రాంతంలోని కొన్ని యంత్రాలు దెబ్బతిన్నట్లు తెలిసింది. అయితే అదృష్టవశాత్తూ అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు. సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. వర్షాకాలంలో బొగ్గు నిల్వ ఉండే ప్రదేశాలలో ఇలా అగ్న ప్రమాదాలు జరగడం సాధారణంగా ఉండేదేనని తెలుస్తోంది.

## డబల్ బెడ్ రూములను ఖాళీ చేయమనడం మానుకోవాలి

**●కోడం స్వామి**




ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్

ఓదెల మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ రూములో ఉన్న 64 కుటుంబాలను ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఖాళీ చేయమనడం హేమమైన చర్య అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో 10 సంవత్సరాలు కాలయాపన చేసిందని అదేవిధంగా ఈ ప్రభుత్వం కూడా కాలయాపనతో కొనసాగుతుందని దగ్గర దగ్గర 15 సంవత్సరాలు కావస్తున్నా డబల్ బెడ్ రూమ్ లు అరులైన లబ్ధిదారులకు ఇప్పటివరకు ఇవ్వలేకపోయిందని అంతేకాకుండా వాటికి మౌలికమైన సదుపాయాలు .. నీరు కరెంటు డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటివరకు కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు డబల్ బెడ్ రూమ్ లా పేరుతో అనేక కోట్ల రూపాయలు పెట్టి పేదవాళ్ల కోసం కడుతున్నామని చెబుతున్నారు తప్ప వాటి నిర్మాణం చేసి ఇన్ని రోజులు అయినా కూడా ఒక్క పేదవాడికి కూడా ఇవ్వకపోవడం బాధాకరమని దీనివల్ల అనేక ప్రజాధనం.వృధా అవుతుంది తప్ప ఏ ఒకరికి కూడా న్యాయం జరగడం లేదని మండిపడ్డారు అంతేకాకుండా ఎక్కడ ఎలాంటి సౌకర్యం లేని కొంతమంది నిరుపేదలు అందులో నివసిస్తుంటే తక్షణమే ఖాళీ చేయమనడం సరి అయినటువంటి పద్ధతి కాదని వర్షాకాలం ఉన్నందున అందులో నివసిస్తున్న 64 కుటుంబాలను ఖాళీ చేయకుండా కొన్ని రోజులు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్యాయంగా వాళ్లను రూములను ఖాళీ చేయిస్తే సిపిఐ పార్టీ తరపున భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు

## గోదావరిఖనిలో వన్ టౌన్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిర్మూలన, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మంగళవారం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ చౌక్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,ఆఫ్జాలోద్దీన్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో పలు దుకాణాలు, పాన్ షాపులు,టీ స్టాల్స్,నూతన నిర్మాణ ప్రాంతాలు, యువత ఎక్కువగా గుమికూడే ప్రదేశాలు, ఇతర అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.మాదక ద్రవ్యాల రవాణా,విక్రయం, నిల్వ, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా నిరంతరం తనిఖీలు నిర్వహించడంతో పాటు,అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల రవాణా,విక్రయం, నిల్వ లేదా వినియోగానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బందితో పాటు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**2 నుంచి 8 వరకు బీఆర్ఎస్ సమరభేరి**




సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 1: అక్షరం న్యూస్: ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. నేరేడుచర్లలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి మాట్లాడారు.

కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నియోజకవర్గాలు, మండలాల్లో బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. 420 హామీల అమలుపై బాకీ కార్డు విడుదల చేసి, ఏడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు, ఇందిరమ్మ ఇళ్లు, యువవికాసం, రూ.4 వేల పింఛన్ల హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ సెప్టెంబర్ 3న మిర్యాలగూడలో జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే రైతు సదస్సుకు కేటీఆర్ హాజరవుతారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ ఎడమ కాలువకు సాగునీరు అందించారని, ప్రస్తుతం నీటి మట్టం ఎక్కువగా ఉన్నా నీరు విడుదల చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరిబండి సురేష్‌బాబు, దొండపాటి అప్పిరెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, చెన్నబోయిన సైదులు యాదవ్, నాగండ్ల శ్రీధర్, చందమల్ల జయబాబు, హుస్సేన్, ఇనుపాల పిచ్చిరెడ్డి, గుర్రం మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకాలు



సూర్యాపేట /నేరేడుచర్ల, సెప్టెంబర్ 1: అక్షరం న్యూస్ నేరేడుచర్లలోని శ్రీ కోదండ రామాలయంలో ఆంజనేయ స్వామికి మంగళవారం భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి కొలచిన దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య పాలు, నెయ్యి, పంచదార, గంధం, తేనె, పండ్ల రసాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు, నీరాజనం, మంత్రపుష్పం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.నిమ్మగడ్డ సుబ్బారావు--అన్నపూర్ణ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రసాదాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆగస్టులో 78 శాతం బొగ్గు ఉత్పత్తి

- **లక్ష్య సాధనకు భద్రతతో పనిచేయాలి ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్**
- **లాంగ్‌వాల్‌లో 14,576 టన్నుల బొగ్గు ఉత్పత్తి**
- **3వ ప్యానెల్ సాల్వేజింగ్ పూర్తి.. 4వ ప్యానెల్ పనులు కొనసాగుతున్నాయి**
- **అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావు**




రామగిరి, పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్):ఆగస్టు నెలలో రామగుండం-3 ఏరియాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా చేపట్టినట్లు ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించారు.ఆగస్టు నెలలో రామగుండం-3 ఏరియాకు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 1.79 లక్షల టన్నులు, అంటే 78 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. కంపెనీ షావెల్స్‌కు నిర్దేశించిన 8 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికి గాను 9.75 లక్షల క్యూబిక్ మీటర్లు, అంటే 122 శాతం సాధించినట్లు పేర్కొన్నారు. ఆఫ్‌లోడింగ్‌కు నిర్దేశించిన 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ లక్ష్యానికి గాను 9.26 లక్షల క్యూబిక్ మీటర్లు, అంటే 71 శాతం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 4.69 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు వెల్లడించారు.గనుల వారీగా వివరాలు వెల్లడిస్తూ ఓసీపీ-1 గనికి నిర్దేశించిన 30 వేల టన్నుల లక్ష్యానికి గాను 1.03 లక్షల టన్నులు, అంటే 343 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఓసీపీ-2 గనికి నిర్దేశించిన 2 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 77 వేల టన్నులు, అంటే 38 శాతం ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు.ఆగస్టులో అధిక వర్షాలు కురవడంతో బొగ్గు ఉత్పత్తిలో కొంత వెనుకబడినట్లు జీఎం తెలిపారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటిస్తూ, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

**-లాంగ్‌వాల్‌లో 14,576 టన్నుల బొగ్గు ఉత్పత్తి**

3వ ప్యానెల్ సాల్వేజింగ్ పూర్తి.. 4వ ప్యానెల్ పనులు కొనసాగుతున్నాయి: అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావుఅడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు ఆగస్టు నెలలో 15,300 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 14,576 టన్నులు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. లాంగ్‌వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనులను విజయవంతంగా పూర్తి చేసి సుమారు 145 చాకులను బయటకు తీసినట్లు వెల్లడించారు. సాల్వేజింగ్ పనులను పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. ప్రస్తుతం 4వ ప్యానెల్ తయారీ పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించేందుకు ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అదేవిధంగా ఉద్యోగులు విధులకు అధికంగా గైర్హాజరవుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, గైర్హాజరు కాకుండా సక్రమంగా విధులకు హాజరై సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ ఎ. ఉదయ భాస్కర్, ఐఈ డీజీఎం బి.టి. మురళీకృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, డీవైపీఎం ఎం.డి. ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల హడావుడి .. అమల్లో ఆటంకాలు..

**1000 రోజుల కాంగ్రెస్ పాలన -విశ్లేషణ.**

(మహమ్మద్ యూసుఫ్ అలీ )



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి 1000 రోజులు పూర్తి చేసుకుంది. మార్పు నినాదంతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని సర్కార్, పాలనా చక్రం తిప్పడంలో సాధించిన పురోగతి ఎంత? వైఫల్యాల భారం ఎంత? అన్నది ఇప్పుడు రాజకీయంగానే కాకుండా, సాధారణ ప్రజల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ 1000 రోజుల ప్రస్థానాన్ని విశ్లేషిస్తే కనిపించేది కొన్ని గొప్ప అడుగులు, కొన్ని వివాదాస్పద నిర్ణయాలు, మరికొన్ని నెరవేరని హామీల నిరాశ.ప్రభుత్వం మొదటి రోజు నుంచి సంక్షేమ రంగానికి పెద్దపీట వేసే ప్రయత్నం చేసింది. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహిళలకు ఆర్థికంగా ఊరటనిచ్చింది. రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం దిగువ మధ్యతరగతికి ఉపశమనం కలిగించింది. రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీ చేయడం, ఎంపిక చేసిన పంటలకు బోనస్ ప్రకటించడం వంటి చర్యలు రైతులకు ఊరటనిచ్చాయి. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన అనేక నోటిఫికేషన్లను వేగవంతం చేస్తూ, డీఎస్సీ ద్వారా వేలాది టీచర్ పోస్టులు మరియు గ్రూప్ ఉద్యోగాలను భర్తీ చేయడం నిరుద్యోగుల్లో ఆశలు చిగురించేలా చేయడమే కాకుండా సామాజిక సమీకరణాల్లో మైలురాయిగా నిలిచాయి.అయితే, పాలనానుభవ లోపమో లేక తొందరపాటు నిర్ణయాలో గానీ, కొన్ని విషయాల్లో ప్రభుత్వం తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఆక్రమణల తొలగింపు పేరుతో నిర్వహించిన హైడ్రా కూల్చివేతలు, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ చుట్టూ అల్లుకున్న వివాదాలు సామాన్యులను భయాందోళనకు గురిచేశాయి. పేదల ఇళ్లను నెట్టివేయడంపై ప్రజా వ్యతిరేకత వ్యక్తమైంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మంచి పేరొచ్చినా, ప్రత్యామ్నాయం చూపకపోవడంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతిని రోడ్డున పడే పరిస్థితి వచ్చింది.ప్రభుత్వ సంక్షేమం కోసం విసిగి వేసారి నిరసన బాట కు శ్రీ కారం చుట్టడం తో రవాణా శాఖ మంత్రి చురుగ్గా స్పంధించి ఆటో డ్రైవర్లకు హామీ ఇవ్వడం తో నిరసన కాస్త తగ్గుముఖం పట్టింధి , కానీ హామీ లు ఎప్పుడు అమలవుతాయో వేచి చూడాలి. ఇక రియల్ ఎస్టేట్ కొత్త పాలసీలపై స్పష్టత లేకపోవడంతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలై, నిర్మాణ రంగాన్నే నమ్ముకున్న లక్షలాది మంది కార్మికులకు ఉపాధి తగ్గింది. కాంగ్రెస్ ప్రబుత్వం రావడం తో రియల్ ఎస్టేట్ పడిపోయిందనే అపవాదు ఈ ప్రబుత్వం మూట గట్టుకుంది. ప్రబుత్వం చురుగ్గా స్పందించి ఈ అపవాదు ను బయటికి రావాలి. లేకుంటే దీని పర్యవసానం రాబోయే ఎన్నికల్లో పడవచ్చు. ఇక అధికారంలోకి రాగానే "6 గ్యారంటీలు" అమలు చేస్తామని ఇచ్చిన మాటకు, నేటి క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన కుదరడం లేదు. ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీ 1000 రోజులు దాటినా కార్యరూపం దాల్చక పోవడంపై మహిళా లోకం అసంతృప్తితో ఉంది. ఎకరాకు రూ. 15,000 ఇస్తామన్న రైతు భరోసా పూర్తిస్థాయిలో లభించక, కౌలు రైతులు మరియు వ్యవసాయ కూలీల రూ. 12,000 సహాయం ఇంకా కాగితాలకే పరిమితమైంది. నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి హామీ నెరవేరకపోవడం, పింఛన్ల పెంపులో ఆలస్యం వృద్ధులను, నిరుద్యోగులకు తీవ్ర నిరాశకు గురిచేసింది. క్షేత్రస్థాయిలో ప్రజల స్వరం పరిశీలిస్తే మిశ్రమ సంకేతాలు కనిపిస్తున్నాయి. "సంక్షేమ పథకాలు అందుతున్న మాట వాస్తవమే, కానీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోంది" అని ఓ వైపు భావిస్తుంటే."ప్రజారాజ్యం, ప్రజా పాలన అని చెప్పి, హామీలు అడిగితే ప్రతిపక్షాల కుట్ర అని నెట్టేయడం సరికాదు" అని ఉద్యోగులు, నిరుద్యోగులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఖజానాపై ఉన్న అప్పుల భారాన్ని సాకుగా చూపిస్తూ ఎంతకాలం నెట్టుకొస్తారు? అనేదే ప్రజల నుంచి వస్తున్న ప్రధాన ప్రశ్నాస్త్రం. 1000 రోజులు అనేది ఒక ప్రభుత్వ పనితీరును అంచనా వేయడానికి చాలా పెద్ద సమయం. రేవంత్ రెడ్డి సర్కార్ ఉచిత బస్సు, 200 యూనిట్ల విద్యుత్, ఉద్యోగాల భర్తీ వంటి నిర్ణయాలతో కొంత మార్కులు కొట్టేసినప్పటికీ, ప్రతిష్టాత్మక హామీల అమలులో వెనుకంజ వేయడం ప్రభుత్వంపై నమ్మకాన్ని సడలిస్తోంది. మిగిలిన కాలంలోనైనా సాకులు పక్కనపెట్టి, పారదర్శకమైన పాలనతో, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే... రాబోయే రోజుల్లో 'ప్రజావాణి' మరింత ఘాటుగా మారడం ఖాయం.

- **పెరిగిన ప్రభుత్వ విప్ గ్రాఫ్.**
- **ఎమ్మెల్యే మనోడే' అనే భావన బలపడింది.**

ఇక పెద్దపల్లి నియోజక వర్గ పరిధి ను చూస్తే, తనకున్న రాజకీయ అనుభవం తో ఎమ్మెల్యే విజయ రమణా రావు తనదైన శైలిలో ముందుకు సాగుతున్న విషయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి తో తనకున్న సాన్నిహిత్యం తో నియోజక వర్గం లో అభివృద్ధి వెఘంగా సాగుతుందని చెప్పుకోవచ్చు. నియోజక వర్గ పరిధి లో రోడ్ల విస్తరణ చాలా వెఘంగా అమలు కావడం చూడవచ్చు, దీనికి తోడు చారిత్రాత్మక బై పాస్ రోడ్డు నిర్మాణ పనులు దానికి సంభంధీత ఇతరత్రా విషయాలను త్వరిత గతిన పూర్తి చేస్తూ బై పాస్ రోడ్డు కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తో పాటు మంత్రుల తో శంకుస్థాపన చేయించి నియోజక వర్గ అభివృద్ధి లో తన మార్క్ చాటుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలతో నిరంతరం మమేకమవుతూ, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఎలిగేడు, జూలపల్లి, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల ప్రజల సమస్యలను నేరుగా వినేందుకే ఆయన మొదటి ప్రాధాన్యత ఇవ్వడాన్ని గమనించవచ్చు. గ్రామాలలో మంచినీటి సమస్యల పరిష్కారానికి శాశ్వత కృషి ,ఎస్సారెస్పీ కెనాల్స్ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చూడటంలోనూ, చెరువులు, కాలువల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ చూపడంలోనూ చొరవ తీసుకోవడం, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహించడం నియోజక వర్గ ప్రజలను ఆకట్టుకుంటుంది.ఎమ్మెల్యే మనోడే'అనే భావన నియోజక వర్గ ప్రజల్లో బల పడింది. అంతేకాకుండా, ప్రభుత్వ విప్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధుల సమీకరణలో కీలక పాత్ర పోషించడాన్నికూడ గమనించవచ్చు.

# డిల్లీ నడిబొడ్డున కథంతొక్కిన భద్రాద్రి జిల్లా సిపిఐ శ్రేణులు..

- **లక్షలాది మందికి పోరాట స్ఫూర్తినిచ్చిన రాంలీలా మైదాన్ సభ.**
- **మార్పుకోసం జరిగే పోరాటాల్లో భద్రాద్రి జిల్లా అగ్రభాగం.**
- **ప్రజావ్యతిరేక పాలనపై ఢిల్లీ వేదికగా జరిగిన సభ ప్రారంభం మాత్రమే.**
- **సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా.**




న్యూ ఢిల్లీ / సెటప్టెంబర్01 / అక్షరం న్యూస్ - : దేశంలో మార్పు కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఆ పోరాటాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రేణులు ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా స్పష్టం చేశారు.దేశంలో మార్పు రావాలనే ప్రధాన నినాదంతో 'బద్లావ్ జరూరి హై' దేశ రాజధాని న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో మంగళవారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి 500 మందికి పైగా సిపిఐ శ్రేణులు, కార్మికులు, రైతులు, ప్రజలు భారీ ఎత్తున తరలివెళ్లారు. అజ్మీరీ గేట్ సెంటర్ నుంచి రాంలీల మైదానం వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా, విద్యార్థి, నిరుద్యోగ, మహిళా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్య ప్రజల హక్కులను కాలరాస్తున్న పాలకుల తీరును ఎండగట్టేందుకే రాంలీలా మైదానంలో ఈ మహా గర్జన నిర్వహించామని తెలిపారు.ఈ మహాసభ ఇచ్చిన గొప్ప స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా సమరశీల ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ర్యాలీలో నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, కంచర్ల జమలయ్య, బి పూర్ణచంద్రరావు, మువ్వ వెంకటేశ్వరరావు, చంద్ర నరేంద్ర కుమార్, ఉప్పుశెట్టి రాహుల్, అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శులు వాగబోయిన రమేష్ అనంతనేని సురేష్ డి సుధాకర్ జక్కుల రాజబాబు, కార్పొరేటర్లు సర్పంచులు పార్టీ ప్రజాసంఘాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భస్మాసురా హస్తం పార్టీకి వెయ్యి రోజుల పూర్తి ఆర్ గ్యారంటీలు 420 హామీలపై బిఆర్ఎస్ ప్రెస్ మీట్



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్

ప్రకటనలే తప్ప పాలన చేతగాని ప్రభుత్వమని ఇచ్చిన హామీలు నెరవేర్చలేని అసమర్థ పాలన భస్మాసుర హస్తంపాటికీ వెయ్యి రోజులు పూర్తి ప్రజలకు 6 గ్యారంటీలు 420 గ్యారెంటీ లపై ఓదెల మండలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ప్రజలను రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలపై నినాదాలు చేశారు ఈ కార్యక్రమం బిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు మ్యాడ గొని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన భస్మాసుర హస్తం కాంగ్రెస్ పార్టీకి నేటితో వెయ్యి రోజులు నిండాయని ఎన్నికల ముందు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మోసం చేయడమే కాక రైతులను యువతులను ఏ రోజు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు అదేవిధంగా ప్రజలకు బాకీ పడ్డారని ఆ బాకీ కార్డులతో ప్రతి ఒక్కరు నిరసన కార్యక్రమం తెలిపే విధంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారులకు వచ్చిందని మహిళలకు 2500 హామీ 4000 పెన్షన్ దివ్యాంగులకు 6000 పెన్షన్ కళ్యాణ లక్ష్మికి తులం బంగారం. చదువుకునే ప్రతి విద్యార్థికి స్కూటీలు మరియు ఫీజు రీయంబర్స్మెంట్ రైతు భరోసా రైతు రుణమాఫీ 500 బోనస్ ప్రతి ఎకరానికి 12,500 ప్రోత్సాహం ఉపాధి హామీ కూలీలకు 12000 సంవత్సరానికి నిరుద్యోగ భృతి విద్యా భరోసా కార్డు ఆటో కార్మికుల కు 12000 ఇలాంటి అనేక మోసపూరితమైన పథకాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ అడిగిన వారిని అరెస్టు చేస్తూ రాక్షసానందం పొందుతుందని అన్నారు దప దఫాలుగా ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు కాంగ్రెస్ పార్టీకి ప్రకటనలు చేయడమే తప్ప పాలన కాదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఓజ్జా శ్రీనివాస్ యాదవ్. గోవింద్ ఎల్ల స్వామి యాదవ్ గుండేటి మధు యాదవ్. రౌతు జలపతి ఓదెల గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్ మాజీ మార్కెట్ డైరెక్టర్ నరేష్ చింతశీ మొగిలి గడ్డం శ్యామ్ కుమార్ బోయ సదానందం రాచర్ల కుమార్ పిట్టల అరుణ్ మద్దెల శ్రీను బినవేని పరుశురాం ఎండి సర్వర్ మోటాశీ అశోక్ తో పాటు భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులను ప్రశంసించిన డాక్టర్ సువర్ణ



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్

సదా ఆశయ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేని అని సమాజ సేవ కోసం చేస్తున్న సేవలను అభినందిస్తూ సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులను ప్రశంసించిన డాక్టర్ సువర్ణ

ఈ సందర్భంగా 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని హాసన్ ఐ బ్యాంకు సీనియర్ మేనేజర్ అరవింద్ కుమార్ అధ్యక్షతన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లిలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాళోజి నేత్ర దహనం స్ఫూర్తితో 2008 లో ఏర్పడి గత 18 సంవత్సరాలుగా నేత్ర అవయవ శరీర దానాలపై ఎంతో కృషి చేశామని అందుకు ఇప్పటివరకు 1645 నేత్రదానాలు 160 దేహదానాలు 95 అవయవ దానాలు చేయడం జరిగిందని అన్నారు దీనిపై స్వచ్ఛందంగా కృషి చేస్తున్న సంస్థలకు దాతల కుటుంబాలకు ప్రభుత్వ సహకారం అందించాలని అదేవిధంగా ప్రతి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎల్లవేళలా నేత్ర సేకరణ చేసే టెక్నీషియన్ ను నియమించాలని అన్నారు దీని ద్వారా మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎం సువర్ణ జయంతి డైరెక్టర్ నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ కంట్రోల్ బ్లడ్ నెస్ ఫైండ్ విజువల్ ఐ వి మాట్లాడుతూ సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు గత 18 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు మరువలేని అని ప్రశంసించారు కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ సిహెచ్ లింగమూర్తి మెరుగు భీష్మాచారి వెంకటస్వామి దళపతి శంకర్రావు కుమారస్వామి రామచంద్రారెడ్డి శ్రీనివాస్ క్యాతం మల్లేష్ వేణు రాజమౌళి సమ్మయ్య కనకయ్య ఎల్ రాజలింగు. తోపాటు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు అవినీతి నిరోధంపై విజిలెన్స్ డిపార్ట్మెంట్ అవగాహన



జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : నిజాయితీ, పారదర్శకత, నైతిక విలువల ప్రాధాన్యతపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు రామగుండం ఎన్టీపీసీ విజిలెన్స్ డిపార్ట్మెంట్, సామాజిక బాధ్యత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగుల అభివృద్ధి కేంద్రం మిలీనియం హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఎన్టీపీసీ విజిలెన్స్ విభాగం సహాయ ప్రధాన నిర్వాహణాధికారి రజిత్ కుమార్ గుండా అవినీతి, మోసాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోజువారీ జీవితంలో అప్రమత్తత, నిజాయితీతో వ్యవహరించడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను కేంద్ర నిఘా సంఘం ద్వారా ఎలా నమోదు చేయాలో కూడా వివరించారు. సమాజంలో పారదర్శకత, నిజాయితీ, నైతిక విలువలను పెంపొందించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌర సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో నైతిక విలువలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు, 20 మంది తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్ టి పి సి రామగుండం డీజీఎ ప్రవీణ్ కె. చౌదరి, రమ్య జయరాజ్‌తో పాటు సామాజిక బాధ్యత విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు. సమాజంలో అవినీతి నిరోధం, నిజాయితీ, పారదర్శకతపై అవగాహన పెంపొందించేందుకు ఎన్టీపీసీ రామగుండం నిఘా, సామాజిక బాధ్యత విభాగాలు చేపడుతున్న కార్యక్రమాలను కొనసాగిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# ధ్యాన్ చందు క్రీడ స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి సర్పంచ్



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 01అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య

ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి క్రీడా పోటీలను ప్రారంభించారు

ఈ కార్యక్రమానికి

, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,ఎంఈఓ వైరమేష్, కాంప్లెక్స్ హెచ్ఎం వై శ్రీనివాస్, పీడీలు హాజరయ్యా రు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ

. ధ్యాన్‌చంద్ క్రీడా ప్రస్థానాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

. క్రీడా మైదానంలో విద్యార్థుల సందడి నెలకొనగా, వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని నిర్వాహకులు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వై. రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తే భవిష్యత్తులో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయవచ్చన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తదుపరి స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ వై. రమేష్ ఆకాంక్షించారు. విజయం సాధించిన క్రీడాకారులు మరింత కష్టపడి ముందుకు సాగాలని, ఆశించిన ఫలితం రాకపోయినా నిరాశ చెందకుండా మరింత సాధన చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తనకు నచ్చిన క్రీడలో ఆసక్తితో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది విద్యార్థుల్లో అద్భుతమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, అలాంటి ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల స్థాయి నుంచే తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలని కోరారు. క్రీడా పోటీల నిర్వహణలో వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారు. క్రీడాకారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తూ పోటీలు నిబంధనల ప్రకారం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ, ఎంఈఓ వై. రమేష్, ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్, వివిధ పాఠశాలల పీడీలు, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూమిపూజ చేసి రెండేళ్లు.. రోడ్డు పనులు ఏవీ





- గుంతల రోడ్డుపై నాట్లు వేసి నిరసన..
- మండల కేంద్రంలో అధ్వాన రహదారి ప్రజల ఆందోళన..
- రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి..
- నిక సర్పంచ్ మాచర్ల కుమారస్వామి..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబరు 01/అక్షరం న్యూస్:–

భీమదేవరపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నుంచి వంగర రోడ్డు వరకు నిర్మించాల్సిన రహదారి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు మంగళవారం ధర్నా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో మహిళలు గుంతలుగా మారి నీరు నిలిచిన రోడ్డుపై నాట్లు వేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ.. రహదారి నిర్మాణానికి రెండేళ్ల క్రితం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. రోడ్డు పనులు ప్రారంభించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను పలుమార్లు కలిసి విన్నవించామని తెలిపారు. ప్రతిసారీ మంత్రి అధికారులకు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి పనులు ప్రారంభించాలని సూచించినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదన్నారు. అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

మండల కేంద్రంలోని ఈ రహదారి అత్యంత ప్రధానమైనదని, ఐదు మండలాలకు చెందిన ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ల కోసం ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు కూడా ఈ రహదారినే వినియోగిస్తారని చెప్పారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రహదారి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఉపసర్పంచ్ శనిగరం ఐలయ్య, వార్డు సభ్యులు పోలు సదానందం, పోలు అశోక్, బొల్లంపల్లి శ్యామ్, సాతురి విజయ, మార్పాటి లలిత, గ్రామ పెద్దలు గంగిరెడ్డి రాజమౌళి, శివసారపు రవీందర్, తాళ్లపల్లి సతీష్, మాచర్ల కర్ణాకర్, పోలు తిరుపతి, గాజుల కృష్ణ, మాచర్ల వెంకన్న, తాళ్లపల్లి సదానందం, కక్కర్ల వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, దాట్ల మధుకర్, గడల అజయ్, ఎర్ర రాజేష్, దాట్ల మొండయ్యతో పాటు గ్రామస్థులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## మూడు గంటల్లో రెండు సాధారణ ప్రసవాలు







సూర్యాపేట నేరేడుచర్ల, సెప్టెంబర్ 1:అక్షరం న్యూస్ నేరేడుచర్ల పీహెచ్‌సీలో వైద్యాధికారి డా. పున్న నాగిని ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం మూడు గంటల వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలను విజయవంతంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12.02 గంటలకు ఎ. సునీతకు 2.8 కిలోల మగ శిశువు, 2.18 గంటలకు పి. సాత్వికకు 2.7 కిలోల మగ శిశువు జన్మించారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని, శిశువులకు జీరో డోస్ టీకాలు అందించినట్లు వైద్యాధికారి తెలిపారు. 24 గంటల ప్రసూతి సేవలు అందిస్తున్న పీహెచ్‌సీ సేవలను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఆయాలు జ్యోతి, దేవమ్మ పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే





**• అల్పాహారం, వంటగది నిర్వహణపై ఎమ్మెల్యే జారె పరిశీలన**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 1 / అక్షరం న్యూస్:అశ్వారావుపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత, తయారీ విధానం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలోని వంటగదిని పరిశీలించి, వినియోగిస్తున్న కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆహార పదార్థాల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, వంటగది నిర్వహణ, కూరగాయల నాణ్యత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలలో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్..

- ప్రజల నుండి పెరుగుతున్న ఆదరణ.
- రోగుల నుంచి డబ్బులు ఆశించినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తాం.
- ఎన్టీపీసీ, చెన్నూరు నుంచి జిల్లా ఆసుపత్రికి వస్తున్న ప్రజలు.
- జిల్లా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కోయ శ్రీహర్ష కలెక్టర్.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 01 / అక్షరం న్యూస్ –:

అనాతి కాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక చొరవతో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ పర్యవేక్షణలో ప్రజలకు కార్పొరేట్ హాస్పిటల్స్ దీటుగా వైద్య సేవలో అందుతున్నాయి. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రభుత్వ హాస్పటల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది డబ్బులు ఆశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నపిల్లల వార్డు, గర్భిణీల వార్డు, ఎక్స్‌రే గది, ఔట్‌పేషెంట్ విభాగం, చికిత్స విభాగం, డెంటల్ విభాగం, ఇన్‌పేషెంట్ విభాగం, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్స్ తదితర అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులు, వారి సహాయకుల నుంచి కలెక్టర్ నేరుగా ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. వైద్యం, మందుల లభ్యత, పారిశుధ్యం, సిబ్బంది వ్యవహారశైలిపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండటంతో ఎన్టీపీసీ, చెన్నూరు ప్రాంతాల నుంచి ప్రజలు వైద్యం కోసం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి వస్తున్నారని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆసుపత్రిలో పారిశుధ్య సిబ్బంది రోగుల నుంచి డబ్బులు ఆశిస్తున్నారనే ఫిర్యాదులు తరచుగా వస్తున్న నేపథ్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. రోగుల నుంచి స్వీకరించిన ఫీడ్‌బ్యాక్‌ను పరిశీలించి, ఫిర్యాదులు నిజమని తేలితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకుల నుంచి ఎలాంటి రూపంలోనూ డబ్బులు ఆశించరాదని పారిశుధ్య సిబ్బందిని హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బంది తమ పనితీరును మార్చుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రోగుల నుంచి డబ్బులు ఆశిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత సిబ్బందిని విధుల నుంచి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వైద్య సేవల నాణ్యత, రోగుల సంతృప్తిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిజిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండ






- రూ. 7.30 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన మంత్రి సీతక్క.
- ఇందిరమ్మ ఇల్లు, జీవనోపాధికి భూమి ఇప్పిస్తామని భరోసా.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ సెప్టెంబర్ 1/ అక్షరం న్యూస్ –:

హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన మండల పరిధిలోని చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష కుటుంబాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మంగళవారం పరామర్శించారు. వారి నివాసానికి చేరుకుని, తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శిరీష మృతి ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షలు, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా రూ. 1 లక్ష, ఐటీడీఏ నుంచి రూ. 30 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. వీటికితోడు ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి తాము వ్యక్తిగతంగా మరో రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందజేస్తున్నామని, మొత్తంగా రూ. 7.30 లక్షల సాయం అందుతుందని తెలిపారు.

?అలాగే ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు వారి జీవనోపాధి కోసం భూమి కేటాయించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ జిల్లా. నాయకులు బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జహీరుద్దీన్, సర్పంచ్ వినోద్, ఆదివాసీ నాయకుడు ఊకే రవి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

- వెంటనే అమలు చేయాలని డిమాండ్.
- ఏఐఎఫ్‌బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్ డిమాండ్.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 01 / అక్షరం న్యూస్ –:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐఎఫ్‌బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. హామీలు అమలు చేయలేకపోతే ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, పెన్షన్ల పెంపు, రైతు భరోసా, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం తదితర హామీలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయడంతోపాటు పెండింగ్ డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్క అశోక్, నూనె వెంకటేశ్, మహరాజ్, షఫీ, కుక్క చరణ్, ఒడ్డపల్లి తిరుమల్‌తోపాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ములకలపల్లి మండలంలో పంట కుంటల పరిశీలన

- విరివిగా నిర్మించుకోవాలని డిఆర్డీవో విద్యాచందన పిలుపు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 1 /అక్షరం న్యూస్–:రానున్న కాలంలో ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే ముప్పు పొంచి ఉన్నందున, రైతులు ముందుచూపుతో వ్యవసాయ భూముల్లో పంట కుంటలను విరివిగా తవ్వుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన సూచించారు. మంగళవారం ములకలపల్లి మండలం పుసుగూడెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో జరుగుతున్న పంట కుంటల నిర్మాణ పనులను ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి, ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ మార్పుల నేపథ్యంలో భూగర్భ జలాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వర్షపు నీరు వృథాగా పోకుండా కుంటల్లో నిల్వ ఉండటం ద్వారా చుట్టుపక్కల బోర్లలో భూగర్భ జల మట్టం గణనీయంగా పెరుగుతుందని, ఈ పనుల ద్వారా స్థానిక గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించి ఆర్థిక భద్రత చేకూర్చవచ్చని తెలిపారు. అలాగే వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే, పంట కుంటల్లో నిల్వ ఉన్న నీటిని రక్షణ తడికి వినియోగించుకుని పంటలను కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు స్థానిక రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ములకలపల్లిలో చేయుత పెన్షన్ దరఖాస్తుల గడువు పెంపు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /సెప్టెంబర్ 1 /అక్షరం న్యూస్–:?ములకలపల్లి మండల పరిధిలోని అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు మరియు వికలాంగుల సౌలభ్యం కోసం చేయుత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 15, 2026 వరకు పొడిగించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం.పి.డి.ఓ) యస్.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.?గతంలో నిర్ణయించిన గడువు ముగిసినప్పటికీ, ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన అభ్యర్థులు ఎవరైనా ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల వారు తగిన ధృవపత్రాలతో నిర్ణయించిన తేదీలోగా సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

## పివికే 5 షాఫ్ట్ నందు పదవి విరమణ పొందిన వల్లాల.సాంబమూర్తినీ సన్మానించిన ఎండి రజాక్, ఐఎన్టీయూసీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 01/ అక్షరం న్యూస్ –:

కొత్తగూడెం ఏరియాలోని పీవీకె 5 గనిలో పనిచేస్తున్న వల్లాల.సాంబమూర్తి 31/08/2026 న పదవీ విరమణ సందర్భంగా ఐఎన్టి యుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ యూనియన్ లో కీలకంగా వ్యవహరిస్తూ,వర్క్ కమిటీ మెంబర్ గా,అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తూ కార్మిక సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసేవాడని,తోటి ఉద్యోగులతో, అధికారులతో, సూపర్వైజర్లతో, ఎంతో అన్యోన్యంగా ఉంటూ తనకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించేవాడు విధులకు క్రమం తప్పకుండా హాజరవుతూ క్రమశిక్షణతో విధులను నిర్వహిస్తూ తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచేవాడు, ఈలాంటి నిబద్ధత గల నాయకుడు రిటైర్ కావడం యూనియన్కు తీరని లోటుగా భావిస్తున్నామని ఈ సందర్భం గా వారి శేష జీవితం ఆనందంగా గడపాలని, యూనియన్ ఎప్పుడూ సాంబమూర్తి కి అండగా ఉంటుందని తెలియజేశారు, ఐఎన్టియుసి యూనియన్ నాయకులు అందరూ వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బుటీక రాజేశ్వరరావు, జీదుల.రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, పోషం శ్రీనివాస్, మల్లరపు.కొమరయ్యా, కాసార్ల సమ్మయ్య, మెంగని అశోక్, రాజశేఖర్, చిలక రాజయ్య, గోపూ.కుమార్, ఎం.డి.సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి, డి.శంకర్ బాబు,కే.నటరాజ్, సిహెచ్.సాగర్, మల్లికార్జున్ రావు,జల్లి కిరణ్, కే.కుమార్, కే.నాగేశ్వరరావు, ఎం.ఏ.సవీర్, నాయకులు ఎస్డి.యాకుబుద్దీన్, డి.శ్రీనివాస్, నాగుల శంకర్, ఎస్కే.ఖాజా పాషా, బాబుదిన్, వెంకట్ స్వామి, రమాకాంత్, రాజేంద్రప్రసాద్, లెనిన్ బాబు, దశరథం, రెడ్డి, రమాకాంత్, దిలీప్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ సన్మానానికి కరపత్ర ప్రచారం



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 1: అక్షరం న్యూస్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీఎల్టీఎఫ్) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు జె. నరసింహారావు తెలిపారు.

### విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి

'రాధాకృష్ణన్ అవార్డు తో సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నేరేడుచర్లలోని అంజలి, పినాకిల్, శ్రీచైతన్య, శ్రీవాణి పాఠశాలల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులను కలిసి కార్యక్రమ వివరాలను వివరించారు.కార్యక్రమంలో అంజలి పాఠశాల ప్రిన్సిపాల్ సైదిరెడ్డి, సాగర్, అన్వర్, వెంకటరెడ్డి, జానకిరామయ్య, టీపీఎల్టీఎఫ్ జిల్లా కార్యదర్శి యాదవ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో అధిక ప్రయోజనాలు

- రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు



రామగిరి, పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్):

సుందిళ్ల రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు సేంద్రియ వ్యవసాయం, నానో ఎరువులు, జీవన ఎరువుల వినియోగం, కిచెన్ గార్డెన్పై అవగాహన శిక్షణ, డెమో నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు అంజని మాట్లాడుతూ జీవన, నానో ఎరువుల వినియోగంతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.కెవీకే శాస్త్రవేత్త వినోద్కుమార్ మాట్లాడుతూ రైతులు తమ ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకుని రసాయన రహిత కూరగాయలు, పండ్లు సాగు చేసుకోవాలని సూచించారు. వర్మీ కంపోస్టులో ట్రైకోడెర్మా, పీఎస్బీ కలిపి తయారు చేసే విధానాన్ని రైతులకు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏఈఓ మౌనికతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నర్సు ఊకే శిరీష పై జరిగిన అత్యాచారం పై ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- ఆదివాసీ యువతి ఊకే శిరీష పై అత్యాచారానికి పాల్పడిన మానవ మృగన్ని వెంటనే ఎన్కౌంటర్ చేయాలి.
- మృతురాలు ఊకే శిరీష కుటుంబానికి ప్రభుత్వం తపురన 1 కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా అందజేయాలి.
- శిరీష పై హత్య కు కారకులైన హంతకుడిని కఠినంగా మరణ శిక్ష విధించాలి.
- సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 1 /అక్షరం న్యూస్ –:: నర్సు ఊకే శిరీష పై జరిగిన లైంగిక అత్యాచారం పై ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రములోని నర్సు ఊకే శిరీష పై లైంగిక అత్యాచారానికి నిరసనగా సిఐటియు, ఎస్ఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఆదివాసీ మహిళల కు రక్షణ కరువైందని ప్రభుత్వ పెద్దలు ఈ ఘటన పై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అణగారిన పేద సామాజిక వర్గానికి చెందిన ఆదివాసీ యువతి పై ఎందుకు ఇంత కక్ష సాధింపులు అదే ఆగ్ర కులాలకు ఒక విధంగా అణగారిన వర్గాల కు ఒక విధంగా ఉంటుందా ఆదివాసీ సమాజం మౌనం వీడి ఇటువంటి అత్యాచారాలు,మనుబంగం, హత్యలు మరో మహిళ పై జరగకుండా ఉండాలంటే దీనికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ మహ్మద్ సనాఉల్లా అనే రౌడీ మూకలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళల అని హైద్రాబాద్ తుక్కగూడ పోలీసులు ఈ హత్య కేసు మిస్టరీ వీడిందని మహ్మద్ సనాఉల్లా ను ఒక సైకో గా చూపిస్తూ కేసును పక్కదోవ పట్టించారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని ఊకె శిరీష హైదరాబాద్ పట్టణంలో తుక్కు గూడ లోని చిన్న ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్న యువతిపై జరిగిన లైంగిక హత్య కాండను నేటి సమాజం తీవ్రంగా ఖండించాలని అన్నారు. రాష్ట్రంలోని మహిళ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మృతురాలు ఊకే శిరీష కుటుంబానికి ప్రభుత్వం తపురన ఒక 1 కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు. ఊకే శిరీష కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఊకె శిరీష కు జరిగిన అన్యాయం మరో మహిళ కు జారకుండా ఉండాలంటే నేటి మహిళల లోకం వెంటనే స్పందించి ఊకె శిరీష కుటుంబానికి భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి పాయం అమల, సిఐటియు నాయకులు దుబ్బ ధనలక్ష్మి, ప్రియాంక, పోన్నారి,సీత,వెంకట రమణ, రమాదేవి, ఈశ్వరి, అనిత, కీసరి జయ, సూజత, కొర్రి పద్మ,మీనా, పావని, లాల్ బి, శైలెజ, జ్యోతి, నాగమణి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్లో రోగుల అవస్థలు






- ఒకటే పాయిఖానా.. అధ్వాన్నంగా పారిశుద్ధ్యం
- కంపుకొడుతున్న సెప్టిక్ ట్యాంక్.. మురికి మధ్య నరకయాతన

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 1 / అక్షరం న్యూస్:అశ్వారావుపేట గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు కనీస సౌకర్యాలు కరువవుతున్నాయి. వైద్యం కోసం వచ్చే రోగులకు పరిశుభ్రమైన వాతావరణం, తగిన మరుగుదొడ్డి సౌకర్యాలు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఒకటే పాయిఖానా, అధ్వాన్నమైన పారిశుద్ధ్యం, సెప్టిక్ ట్యాంక్ నుంచి వస్తున్న దుర్వాసనతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### ఒకటే పాయిఖానా.. రోగులకు ఇక్కట్లు

గవర్నమెంట్ హాస్పిటల్కు నిత్యం వచ్చే రోగులు, వారి సహాయకుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్డి సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఒకటే పాయిఖానా ఉండటంతో రోగులు, వారి సహాయకులు దానిపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులు, వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాస్పిటల్లో అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### కంపుకొడుతున్న సెప్టిక్ ట్యాంక్

హాస్పిటల్ పరిసరాల్లోని సెప్టిక్ ట్యాంక్ నుంచి వస్తున్న దుర్వాసన రోగులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. హాస్పిటల్ ప్రాంగణంలో దుర్వాసన వ్యాపించడంతో వైద్యం కోసం వచ్చిన వారు అసౌకర్యానికి గురవుతున్నారు. రోగుల ఆరోగ్యానికి అనుకూలమైన వాతావరణం ఉండాల్సిన చోట ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. సెప్టిక్ ట్యాంక్ను శుభ్రం చేయించి, దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

### గర్భిణులు, బాలింతలకు తప్పని ఇబ్బందులు

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలతో వచ్చే మహిళలకు పరిశుభ్రమైన మరుగుదొడ్డి సౌకర్యాలు అత్యవసరం. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనారోగ్యంతో హాస్పిటల్కు వచ్చే రోగులు మురికి, దుర్వాసన మధ్య ఉండాల్సి రావడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి అవసరం

గవర్నమెంట్ హాస్పిటల్లో రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు హాస్పిటల్ పరిసరాల్లో మురుగు, చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును అధికారులు పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

### అధికారులు స్పందించాలని విజ్ఞప్తి





రోగుల ఇబ్బందులను అధికారులు మానవతా దృక్పథంతో పరిగణనలోకి తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకటే పాయిఖానాతో రోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, సెప్టిక్ ట్యాంక్ నుంచి వస్తున్న దుర్వాసనను వెంటనే అరికట్టాలని, హాస్పిటల్ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని కోరుతున్నారు.సంబంధిత అధికారులు గవర్నమెంట్ హాస్పిటల్లో నెలకొన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు మనవి చేస్తున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణం, సరిపడా మరుగుదొడ్డి సౌకర్యాలు, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అధికారులు స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తే హాస్పిటల్కు వచ్చే పేద, సామాన్య రోగులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భూగర్భ జలాల పెంపుకి "జలసిరి" పథకం

**•ఎంపీడీఓ శైలజారాణి, సర్పంచ్ ప్రతిమ**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్:


భూగర్భ జలాల పెంపుకే జలసిరి పథకమని ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు అన్నారు. మంగళవారం రత్నాపూర్ గ్రామంలోని రామగిరి ఖిల్లా ప్రాంతంలోని మెగా పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో రెండో ఫామ్ ఫండ్ నిర్మాణం పనులను సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు, ఎంపీడీవో బద్రి శైలజా రాణి తో కలిసి ప్రారంభించారు. వి.బి.జి రామ్.జి ఉపాధి హామీ పథకం కింద ఈ నిర్మాణం జరుగుతుందన్నారు. 12 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పు, 2 మీటర్ల లోతుతో నిర్మాణం జరుగుతుంది. రూ.1.27 లక్షల నిధులు మెటీరియల్ కొరకు కేటాయించారు. 260 మస్టర్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏ.పీ.ఓ వరకొల్ల.మౌనిక, ఉపాధి టి.ఏ మల్కా అఖిల, సెక్రటరీ గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్‌కు అడుగడుగునా జననీరాజనం

**•వెయ్యి రోజుల ప్రజాపాలనకు ఘన స్వాగతం.. 1500 మందితో భారీ ర్యాలీ**




జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : వెయ్యి రోజుల ప్రజాపాలనలో రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌కు మద్దతుగా సుమారు 1500 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక, వర్తక, వాణిజ్య, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ రీగల్ షూ మార్ట్ సెంటర్, లక్ష్మీనగర్ టీ జంక్షన్, కళ్యాణ్‌నగర్ చౌరస్తా, సిటీ స్కాన్ సెంటర్, డాక్టర్స్ స్ట్రీట్, ఓల్డ్ అశోక్ సెంటర్ మీదుగా తిరిగి ప్రధాన చౌరస్తాకు చేరుకుంది. మార్గమధ్యంలో వివిధ వర్గాల ప్రజలు ఎమ్మెల్యేకు పూలమాలలు, శాలువాలతో స్వాగతం పలికారు. పలువురు ఇళ్లపై నుంచి పూలు చల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు.లక్ష్మీనగర్ టీ జంక్షన్ వద్ద రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి బాటలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో దాదాపు రూ.900 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, క్యాత్ ల్యాబ్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఎస్టీపీ, ఆర్‌జీఎఫ్ నిర్మాణాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు భవనాలు, నర్సింగ్ కళాశాల, రహదారులు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ వంటి పనులు జరుగుతున్నాయని వివరించారు.రామగుండం అభివృద్ధి ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కృషితోనే సాధ్యమవుతోందని, భవిష్యత్తులో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రాజ్ ఠాకూర్ అన్నారు. అభివృద్ధిని చూడకుండా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, ఒక్కసారి రామగుండం వీధుల్లో పర్యటిస్తే వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో మేయర్ మహంకాళి స్వామి, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్‌పర్సన్ మనాలి ఠాకూర్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, జిల్లా నాయకుడు దీటి బాలరాజు, కార్పొరేటర్లు ఎండీ ముస్తఫా, గట్ల రమేష్, నెలికంటి రాము, తాళ్లపెల్లి యుగేందర్, ఎం.ఏ. ఫజల్, ధూళికట్ట సతీష్, సాగి సంతోష్ రావు, చుక్కల శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, సాంబమూర్తి, మాటూరి సత్య ప్రసాద్, కౌటం సతీష్, సిరిశెట్టి సతీష్, వడ్లూరి రవి, చిదురాల నాగరాజు, సహజ రాజేందర్, కొలని కవిత రెడ్డి, బెంద్రం సునీతా రాజిరెడ్డి, కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, కందుల స్వరూప సతీష్ పాల్గొన్నారు.మాజీ మేయర్ జాలి రాజమణి, జిల్లా అధికార ప్రతినిధి సన్నీ భాయ్, కాంగ్రెస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు మెంటం ఉదయ్ రాజ్, దాసరి విజయ్ కుమార్, గోదావరిఖని, ఎన్టీపీసీ, రామగుండం, 8వ కాలనీ పట్టణ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, అనుబంధ సంఘాల నాయకులు, వర్తక, వ్యాపార సంఘాల



ప్రతినిధులు, స్వచ్ఛంద సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు."అభివృద్ధి బాటలో రామగుండం.. రాజ్ ఠాకూర్ నాయకత్వంలో నవ రామగుండం" అంటూ ర్యాలీ మార్గం కాంగ్రెస్ పార్టీ నినాదాలతో మార్మోగింది.

# ఆర్జీ--1లో ఆగస్టు నెలలో 3.04 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**• లక్ష్యానికి మించి 124 శాతం సాధించాం.. బొగ్గు రవాణా కూడా 102 శాతం: ఆర్జీ--1 ఏరియా జీఎం డి. లలిత్‌కుమార్**




జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

సింగరేణి ఆర్జీ--1 ఏరియాలో ఆగస్టు నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి సాధించినట్లు ఆర్జీ--1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆగస్టు నెలలో ఏరియాలో సాధించిన ఉత్పత్తి, బొగ్గు రవాణా, కార్మిక సంక్షేమం, కారుణ్య నియామకాలు తదితర అంశాల వివరాలను ఆయన వెల్లడించారు.

ఆగస్టు నెలలో ఆర్జీ--1 ఏరియాకు 2,45,200 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా, 3,04,086 టన్నుల ఉత్పత్తి సాధించి 124 శాతం నమోదు చేసినట్లు తెలిపారు. లక్ష్యంతో పోలిస్తే 58,886 టన్నుల అధిక ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. ఇందులో జీడీకే--1, 3 భూగర్భ గనుల్లో 16,200 టన్నుల లక్ష్యానికి 10,423 టన్నులు, జీడీకే--2, 2ఏ గనుల్లో 20,000 టన్నుల లక్ష్యానికి 14,228 టన్నులు, జీడీకే--11 గనిలో 19,000 టన్నుల లక్ష్యానికి ఏకంగా 56,727 టన్నులు, జీడీకే--ఓపెన్‌కాస్ట్--2, 2ఏ, 5 గనుల్లో 1,90,000 టన్నుల లక్ష్యానికి 2,22,708 టన్నుల ఉత్పత్తి సాధించినట్లు వివరించారు.

జీడీకే--11 గనిలో లక్ష్యానికి 298 శాతం, జీడీకే--ఓపెన్‌కాస్ట్ గనుల్లో 117 శాతం ఉత్పత్తి సాధించడం విశేషమని తెలిపారు. అదే విధంగా ఆగస్టులో 2,45,200 టన్నుల బొగ్గు రవాణా లక్ష్యానికి 2,50,739 టన్నులు, అంటే 102 శాతం సాధించినట్లు చెప్పారు. అదనంగా 15,70,000 టన్నుల మట్టి తొలగింపు లక్ష్యానికి 16,01,320 టన్నులు తొలగించి 102 శాతం సాధించినట్లు వెల్లడించారు.

సింగరేణి స్థాయిలో 42.82 లక్షల టన్నుల ఉత్పత్తి

ఆగస్టు నెలలో సింగరేణి సంస్థ మొత్తం 40.39 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి 42.82 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 106 శాతం నమోదు చేసిందని తెలిపారు. జూలై వరకు సంస్థ లక్ష్యం 187.02 లక్షల టన్నులు కాగా, వార్షికంగా 211.80 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో 241.90 లక్షల టన్నుల ఉత్పత్తి నమోదైందని, ప్రస్తుత 2026--27 ఆర్థిక సంవత్సరానికి 650 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

ఆర్జీ--1కు 2026--27 సంవత్సరానికి 41.46 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం ఉందని, ప్రస్తుతానికి 8.33 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ--1 ఏరియా 15.94 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించిందని తెలిపారు.

కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం

కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని జీఎం తెలిపారు. గృహ నిర్మాణ రుణాలకు సంబంధించి ఆగస్టులో 10 దరఖాస్తులు అందగా, ఒక అనుమతి ఉత్తర్వు జారీ చేసినట్లు చెప్పారు. మరో 20 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, అనుబంధం--3 కింద 124 కేసులు ఉన్నట్లు వెల్లడించారు.

వైద్య కార్డులకు సంబంధించి ఆగస్టులో మొత్తం 6,372 దరఖాస్తులు అందాయని, అందులో 6,370 వైద్య కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు.

పదవీ విరమణ ప్రయోజనాల పరిష్కారం

ఉద్యోగ విరమణ అనంతరం అందాల్సిన ప్రయోజనాల విషయంలో కూడా వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు లలిత్‌కుమార్ తెలిపారు. ఆగస్టులో బకాయి చెల్లింపులకు సంబంధించి 7 దరఖాస్తులు అందగా, మొత్తం 7 పరిష్కరించినట్లు చెప్పారు. బొగ్గు గనుల కార్మికుల భవిష్య నిధి తిరిగి చెల్లింపులకు సంబంధించి 12 దరఖాస్తులు అందగా మొత్తం 12 పరిష్కరించినట్లు తెలిపారు.

పింఛన్‌కు సంబంధించిన 10 దరఖాస్తులు అందగా మొత్తం 10 పరిష్కరించామని, ఉద్యోగుల బీమా ప్రయోజనాలకు సంబంధించిన 8 దరఖాస్తులను కూడా పరిష్కరించినట్లు వివరించారు.

కారుణ్య నియామకాల్లో 49 కేసులు పరిశీలనలో

కారుణ్య నియామకాల ప్రక్రియలో ఆగస్టులో వైద్యపరమైన అనర్హత కేసులు లేవని, ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించే కేసులు కూడా లేవని తెలిపారు. ఆగస్టులో 2 కేసులకు అనుమతి లభించగా, ఇప్పటివరకు మొత్తం 154 కేసులకు అనుమతి లభించిందన్నారు. మరో 49 కేసులు వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నాయని చెప్పారు.

కార్పొరేట్ స్థాయి స్పష్టత కోసం 4 కేసులను పంపగా, ఇప్పటివరకు మొత్తం 10 కేసులు పంపినట్లు తెలిపారు. అప్రమత్తత విభాగానికి ఆగస్టులో 7 కేసులు పంపగా, ఇప్పటివరకు 74 కేసులు పంపినట్లు వెల్లడించారు. వైద్య పరీక్షల సంస్థకు 2 కేసులు పంపినట్లు, 4 కేసులు ఇంటర్వ్యూకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అవసరమైన పత్రాల నవీకరణకు సంబంధించి 16 కేసులు ఉన్నట్లు వివరించారు.

గనుల పనితీరును మెరుగుపరుస్తాం

ఆర్జీ--1 ఏరియాలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంతో పాటు బొగ్గు నాణ్యత, రవాణా, మట్టి తొలగింపు తదితర అంశాలపై సమన్వయంతో పనిచేస్తున్నామని జీఎం తెలిపారు. కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల సహకారంతో ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని, ఆర్జీ--1 పరిధిలోని గనుల నుంచి ఇతర ప్రాంతాలకు, విద్యుత్ కేంద్రాలకు అవసరమైన మేరకు బొగ్గు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

ఆగస్టు నెలలో సాధించిన 124 శాతం ఉత్పత్తి ఏరియాలోని అధికారులు, కార్మికుల సమష్టి కృషికి నిదర్శనమని లలిత్‌కుమార్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఉత్పత్తి లక్ష్యాలను మరింత సమర్థవంతంగా సాధించి సంస్థ పురోగతికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ దాడి ప్రజాస్వామ్యంపై దాడే



**దాడులకు భయపడేది లేదు.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడతాం: కందుల సంధ్యారాణి**

**గోదావరిఖనిలో భాజపా నిరసన.. గాంధీభవన్ చిత్రపటానికి నల్లరంగు వేసేందుకు యత్నం.. అడ్డుకున్న పోలీసులు**

జ్యోతి నగర్ ఎన్ టి పి సి సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ భాజపా రాష్ట్ర కార్యాలయంపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను నిరసిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో భాజపా ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ భిన్నాభిప్రాయాలను చర్చలు, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా వ్యక్తం చేయాలి తప్ప దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం సరికాదన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడి ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని పేర్కొన్నారు. రాజకీయంగా భాజపాను ఎదుర్కోలేకనే కాంగ్రెస్ అనుబంధ సంస్థలు దాడులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరసనలో భాగంగా గాంధీభవన్ చిత్రపటానికి నల్లరంగు వేసి నిరసన వ్యక్తం చేసేందుకు కందుల సంధ్యారాణితో పాటు భాజపా నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, భాజపా నాయకులు, కార్యకర్తలకు మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు వారిని అక్కడి నుంచి వెనక్కి పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది.దాడులకు, బెదిరింపులకు భాజపా కార్యకర్తలు భయపడబోరని కందుల సంధ్యారాణి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తామని అన్నారు.కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలుక భారతి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్, జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, నాయకులు కోడూరు రమేష్, బియ్యాల మహేందర్, కొట్టే నరేష్, అందే రాజ్‌కుమార్‌చారి, జక్కుల ప్రవీణ్--పద్మ, ఎల్తూరి సరిత--రాజయ్య, నడిగోట్టు రాజేందర్, హనుమాన్ల వెంకటేష్, అంకరి భరత్, మాదరబోయిన రాకేష్, పెంద్యం సత్యనారాయణ, జక్కన బాలు, మిడివెల్లి అంజి, తిగుట్ల నవీన్, బుంగ మహేష్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609